pages.qxd 7/11/2024 10:22 PM Page 1

Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 242 విశాఖపట్నం, 12 జూలై 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## నృసింహావతారంలో శ్రీ జగన్నాథుడు



టర్నర్‌సత్రం,(విశాఖపట్నం,విశాఖస మాచారం: శ్రీక్షేత్ర స్వరూపుడు జగన్నాథ స్వామి గురువారం నృసింహావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. విశాఖ దక్షిణ నియోజక వర్గం పరిధి వన్ టౌన్ కొత్త రోడ్డులో ఉన్న దేవాదాయ శాఖకు చెందిన జగన్నాథ స్వామి దేవస్థానం వార్షిక రథయాత్ర మహోత్సవాల సందర్భంగా టర్నర్ చౌల్ట్రి వద్ద గల టర్నర్ సత్రం కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన దశావ తారా లు పురస్కరించుకొని జగన్నాథ స్వామి ని నృసింహావతారం రూపంలో సుందరంగా అలంకరించారు. ఉదయం స్వామికి మేలు కొలుపు, నాదస్వర వాయిద్యం, నిత్య పూజ, ఉభయ దాతల గోత్రనామాలతో పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. తరువాత చిట్టెల సోమేశ్వర శర్మ అధర్వణ వేద పారాయణ చేశారు.

జగన్నాథ స్వామి ప్రార్థన గాన సంఘంచే ప్రార్థన తరంగిణి ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. జగన్నాథుని అవతార రూపమైన నృసింహ రూపంలో వున్న స్వామి వారికి భక్తులు పూజలు నిర్వహించి, విశేష సంఖ్యలో దర్శించుకున్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 12.30 గంటలకు భక్తులకు దాతల సహాయంతో ఉచిత అన్న ప్రసాద వితరణనిర్వహించారు. దేవస్థానం అర్చ కులు జగన్నాథాచార్యులు, రంగనాదా చార్యులు స్వామి వారికి పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా దేవస్థానం ఈవో టి. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిరోజు సాయంత్రం మూడు నుంచి రాత్రి 9 వరకు ఆధ్యాత్మిక, భక్తి రస సాంస్కృతిక కార్య క్రమాలు భక్తుల కోసం నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే, గురువారం సాయంత్రం పలు రకాల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## 2026 నాటికి భోగాపురం పూర్తి చేస్తాం : సీఎం

**ఈ బాధ్యత రామ్మోహన్ నాయుడి పైనే ఉంది**
**భోగాపురం విమానాశ్రయంతో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్న సీఎం**
**ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం కీలకమన్న చంద్రబాబు**
**విమానాశ్రయం పూర్తైతే ఎకనమిక్ జోన్‌గా మారుతుందని వెల్లడి**
**ఉత్తరాంధ్ర యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం ఉండదన్న సీఎం**



2026 నాటికి భోగాపురం విమానాశ్రయం తొలిదశను పూర్తి చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ఎయిర్ పోర్ట్ పూర్తయితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. దీనిని పూర్తి చేయించే బాధ్యత కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుపై ఉందన్నారు. హెలికాప్టర్ ద్వారా విమానాశ్రయం ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ... ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం కీలకమన్నారు. ఈ ప్రాంతానికి భోగాపురం గ్రోత్ ఇంజిన్‌గా పని చేస్తుందన్నారు. విమానాశ్రయం పూర్తైతే ఈ ప్రాంతం ఎకనమిక్ హబ్‌గా మారుతుందన్నారు. చుట్టుపక్కల ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.

భోగాపురం వరకు బీచ్ రోడ్డు నిర్మాణం జరగాల్సి ఉందన్నారు. పారిశ్రామిక ప్రాంతంగా ఎదగడానికి భోగాపురంకు మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. జాతీయ రహదారి నుంచి విమానాశ్రయానికి రోడ్ల కనెక్టివిటీని పెంచాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వ వైఖరి వల్ల ఎన్నో అంశాలు మళ్లీ మొదటికి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భోగాపురం విమానాశ్రయం పూర్తైతే ప్రారంభంలోనే 48 లక్షల మంది ప్రయాణికులతో రన్ అయ్యే పరిస్థితులు ఉంటాయన్నారు. భోగాపురం విమానాశ్రయానికి తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అనుమతులు వచ్చాయన్నారు.

అప్పుడు ఉత్తరాంధ్ర యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం ఉండదని వ్యాఖ్యానించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ఉత్తరాంధ్ర అద్భుత విజయాన్ని అందించిందని... ఇలాంటి ప్రాంతానికి ఏదైనా చేయాలన్నారు. అందువల్లే జిల్లా పర్యటనలలో భాగంగా తొలుత ఉత్తరాంధ్రకే వచ్చానన్నారు. విశాఖపట్నం - విజయనగరం కలిసిపోతున్నాయన్నారు. భవిష్యత్తులో విశాఖ, శ్రీకాకుళం కూడా కలిసిపోతాయన్నారు. విశాఖపట్నానికి మెట్రో రావాల్సి ఉందన్నారు. మున్ముందు కుప్పం సహా ఐదు విమానాశ్రయాలు వస్తాయన్నారు.

## మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పయ్యావుల



సెక్రటేరియట్ రెండో బ్లాక్ లోని ఛాంబర్‌లో బాధ్యతల స్వీకరణ రూ. 250 కోట్లను స్థానిక సంస్థలకు విడుదల చేస్తూ తొలి సంతకం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడమే తన ప్రధాన బాధ్యత అన్న పయ్యావుల ఏపీ ఆర్థిక, ప్రణాళిక, శాసనసభ వ్యవహారాల మంత్రిగా పయ్యావుల కేశవ్ ఈరోజు బాధ్యతలను స్వీకరించారు. సెక్రటేరియట్‌లోని రెండో బ్లాక్‌లో ఉన్న తన ఛాంబర్ లోకి ప్రవేశించి, వేద పండితుల ఆశీర్వచనాల మధ్య బాధ్యతలు చేపట్టారు. ఆర్థిక మంత్రిగా తన తొలి సంతకాన్ని 15వ ఆర్థిక సంఘం నిధుల ఫైల్ పై చేశారు. రూ. 250 కోట్ల ఆర్థిక సంఘం నిధులను స్థానిక సంస్థలకు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శులు కేవీవీ సత్యనారాయణ, జానకి, వినయ్ చంద్, స్టేట్ ట్యాక్సెస్ చీఫ్ కమిషనర్ గిరిజా శంకర్, ఆర్థిక శాఖ స్పెషల్ సెక్రటరీ కే ఆదినారాయణ, ట్రెజరీస్ డైరెక్టర్ మోహన్ రావుతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా పయ్యావుల మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడం తన ప్రధాన బాధ్యత అని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ అసమర్థత కారణంగా 16 పథకాలను కేంద్ర ప్రభుత్వం ఆపేసిందని... ఆ పథకాలన్నీ 60 శాతం రాష్ట్రం, 40 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు పెట్టేవని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులను కూడా వాడుకోలేని దారుణ స్థితి వైసీపీ హయాంలో ఉందని విమర్శించారు. జగన్ కు ఎవరు సలహాలు ఇచ్చారో కూడా తెలియడం లేదని అన్నారు. వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ గాడి తప్పాయని వ్యాఖ్యానించారు.

## అమరావతిలో ఎన్‌హెచ్ కార్యాలయం మూత

అమరావతి: రాజధాని అమరావతికి కీలకమైన ఎన్‌హెచ్ ప్రాజెక్టులు చేపట్టేందుకు కేంద్రం పచ్చజెండా ఊపితే.. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) మాత్రం అందుకు విరుద్ధమైన నిర్ణయం తీసుకుంది. అమరావతి కేంద్రంగా ఇంతకాలం ఉన్న ప్రాజెక్టు అమలు యూనిట్ (ప్రాజెక్ట్ ఇంప్లిమెంట్ యూనిట్ - పీఐయూ)ను మూసివేసింది. దీన్ని విజయవాడ పీఐయూలో విలీనం చేసింది. 2014లో రాజధానిగా అమరావతి ఖరారయ్యాక.. 189 కి.మీ. అవుటర్ రింగ్ రోడ్‌కు నాడు చంద్రబాబు ప్రతిపాదించారు. దాన్ని కేంద్రం ఆమోదించి, ఎలైన్‌మెంట్ ఖరారు చేసింది. డీపీఆర్‌ల రూపకల్పన తదితరాలన్నీ వేగంగా జరిగేలా అమరావతి కేంద్రంగా ప్రాజెక్టు యూనిట్ కార్యాలయాన్ని మంజూరు చేశారు. మంగళగిరిలో దాన్ని ఏర్పాటు చేశారు. అనంతపురం నుంచి అమరావతికి నిర్మించ తలపెట్టిన యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే డీపీఆర్‌ల రూపకల్పన కూడా ఇదే యూనిట్‌కి అప్పగించారు. దీనికి ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను కూడా నియమించారు.

2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఓఆర్‌ఆర్, అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్‌వేను పూర్తిగా పక్కనపెట్టింది. దీంతో అమరావతి యూనిట్‌కు ఇతర పనులు అప్పగించారు. తాజాగా ఈ నెల 1వ తేదీ నుంచి ఈ యూనిట్‌ను మూసేయాలంటూ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలొచ్చాయి. దీంతో మంగళగిరిలో ఉన్న కార్యాలయాన్ని మూసేశారు.

కీలక ప్రాజెక్టులు పట్టాలెక్కేదెలా?: తాజాగా అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విజయవాడ తూర్పు బైపాస్ నిర్మాణానికీ సరేనంది. కొత్తగా ముప్పవరం నుంచి నేరుగా అమరావతికి చేరుకునేందుకు ఎక్స్‌ప్రెస్‌వే, హైదరాబాద్ నుంచి అమరావతికి కొత్తగా మరో ఎక్స్‌ప్రెస్‌వేకు ప్రాథమిక ఆమోదం తెలిపింది. ఇన్ని ప్రాజెక్టులకు సకాలంలో ఎలైన్‌మెంట్ల ఖరారు, డీపీఆర్‌ల తయారీ, భూసేకరణ, టెండర్ల ప్రక్రియతో పాటు వేగంగా పనులు జరిగేలా చూడాలంటే ప్రత్యేకంగా ఎన్‌హెచ్‌ఏఐ యూనిట్ కార్యాలయం ఉంటేనే సాధ్యమవుతుంది. కానీ ఎన్‌హెచ్‌ఏఐ అవేమీ పట్టించుకోకుండా అమరావతి యూనిట్‌ను లేకుండా

## విశాఖ ఉక్కుకర్మాగారానికి సహాయాన్ని అందజేస్తామని హామీ ఇచ్చిన శ్రీ హెచ్‌డి కుమారస్వామి



విశాఖపట్నం, (విశాఖసమాచారం, విశాఖపట్నం) : ఉక్కు కర్మాగారాన్ని సందర్శించిన గౌరవ కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ హెచ్‌డి కుమారస్వామి మరియు గౌరవ కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ"- విశాఖ ఉక్కు కర్మాగారానికి అన్ని విధాలా సహాయాన్ని అంద జేస్తామని హామీ ఇచ్చిన హెచ్‌డి కుమారస్వామి

విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి తమ తొలి పర్యటనలో సందర్భంగా , గౌరవ కేంద్ర ఉక్కు అండ్ భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ హెచ్‌డి కుమారస్వామి, గౌరవ కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఇతర ప్రముఖులతో కలిసి విశాఖ ఉక్కు కర్మాగారం లోని ఉక్కు ఉత్పాదన ప్రాసెస్ పై ఆసక్తిని కనబరిచారు.

వారు మొదట విశాఖ ఉక్కు కర్మాగారం లోని ED (వర్క్స్) భవనంలోని మోడల్ గదిని సందర్శించారు, అక్కడ RINL సిఎండి శ్రీ అతుల్ భట్, విశాఖపట్నం ఉక్కు కర్మాగారం యొక్క ప్రాసెస్ తీరు మరియు ముఖ్య లక్షణాల గురించి వివరించారు. తర్వాత గౌరవ కేంద్ర మంత్రివర్యులు అవార్డు గ్యాలరీ ని సంద ర్శించి, అనేక ప్రతిష్టాత్మక జాతీయ మరియు అంతర్జాతీయ అవార్డులు గెలుచుకున్నందుకు విశాఖ ఉక్కు కర్మాగారం సిబ్బందిని అభినందించారు.

అనంతరం విశాఖ ఉక్కు కర్మాగారం ప్లాంట్ సందర్శనలో భాగంగా కోక్ ఓవెన్స్ డిపార్ట్‌మెంట్, బ్లాస్ట్ ఫర్నేస్-3, స్టీల్ మెల్టింగ్ షాప్-2, వైర్ రాడ్ మిల్ 2 విభాగాలను శ్రీ హెచ్‌డి కుమారస్వామి, శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ ఇతర ప్రముఖులతో కలిసి సందర్శించారు.

తరువాత, వారు విశాఖ ఉక్కు కర్మాగారం ప్రధాన పరిపాలన భవనంలోని బోర్డురూమ్ లో డైరెక్టర్లు, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ మరియు సీనియర్ అధికారులతో పనితీరును సమీక్షించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి ఎం డి శ్రీ అతుల్ భట్ విశాఖ ఉక్కు కర్మాగారం గురించి వివరించారు.

స్టీల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ ప్రతినిధులు బోర్డు గదిలో గౌరవ కేంద్ర మంత్రులతో సంభాషించారు.

అనంతరం విశాఖ ఉక్కు కర్మాగారంలోని ప్రధాన సమావేశ మందిరంలో వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులతో గౌరవనీయులైన కేంద్రమంత్రులు శ్రీ హెచ్‌డి కుమారస్వామి, శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మ ఇతర ప్రముఖులతో కలిసి సమావేశమయ్యారు.

కార్మిక సంఘాల ప్రతినిధులను ఉద్దేశించి గౌరవ కేంద్ర ఉక్కు అండ్‌భారీ పరిశ్రమల మంత్రి శ్రీ హెచ్‌డి కుమారస్వామి మాట్లాడుతూ, ప్లాంట్ మూసివేతపై RINL కుటుంబం భయపడవద్దని అన్నారు. గౌరవ భారత ప్రధాన మంత్రి ఆశీస్సులు మరియు మద్దతుతో, ఉత్పత్తి శాశ్వతంగా ప్లాంట్ యొక్క 100% సామర్థ్యానికి చేరుకుంటుందని శ్రీ హెచ్‌డి కుమారస్వామి చెప్పారు.

ప్లాంట్ సందర్శన సందర్భంగా, గౌరవ కేంద్ర ఉక్కు అండ్ భారీ పరిశ్రమల మంత్రి శ్రీ హెచ్‌డి కుమారస్వామి విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని సందర్శించిన తర్వాత, భారతదేశ జిడిపిని మెరుగుపరచడంలో ఆర్‌ఐఎన్‌ఎల్ ఇతోధికంగా సహాయపడుతుందని భావించినట్లు తెలిపారు.

వివిధ కార్మిక సంఘ ప్రతినిధులను ఉద్దేశించి గౌరవ కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ శ్రీ హెచ్‌డి కుమారస్వామి గారు కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ప్రత్యేకంగా ఆసక్తి చూపడం యావత్ విశాఖ ఉక్కు కర్మాగారం మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల అదృష్టమని అన్నారు. అంతే కాకుండా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇంత తక్కువ సమయంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను సందర్శించడం విశాఖపట్నం ఉక్కు కర్మాగారం పట్ల శ్రీ హెచ్‌డి కుమారస్వామి గారి కున్న శ్రద్ధను, ప్రేమను తెలియజేస్తుందని శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు.

ఈ నాటి మొత్తం కార్యక్రమాల్లో గౌరవ కేంద్రమంత్రులతో పాటు శ్రీ సంజయ్ రాయ్, ఉక్కు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, ఉక్కు మంత్రిత్వ శాఖ, శ్రీ M. శ్రీభరత్, గౌరవ పార్లమెంట్ సభ్యులు, విశాఖపట్నం, శ్రీ పల్లా శ్రీనివాస్, MLA- గాజువాక మరియు రాష్ట్ర అధ్యక్షులు , తెలుగుదేశం, ఆంధ్రప్రదేశ్, శ్రీ సాగి కాశీ విశ్వనాథ రాజు, స్వతంత్ర డైరెక్టర్ శ్రీ విష్ణు కుమార్ రాజు, జివిఎల్ నరసింహారావు, శ్రీ గండి బాబ్జీ, జిల్లా అధ్యక్షులు, తెలుగుదేశం, వైజాగ్, డైరెక్టర్లు శ్రీ AK బాగ్చి, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) మరియు అదనపు బాధ్యత డైరెక్టర్(ఆపరేషన్స్) , డాక్టర్ SC పాండే, డైరెక్టర్ (పర్సనల్), శ్రీ Ch SRVGK గణేష్, డైరెక్టర్ (ఫైనాన్స్), శ్రీ GVN ప్రసాద్, డైరెక్టర్ (కమర్షియల్), Dr. S. కరుణ రాజు, IAS, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, RINL, CGMలు, సీనియర్ అధికారులు కూడా ఉన్నారు.

pages.qxd 7/11/2024 10:23 PM Page 2



## అత్యవసర పరిస్థితుల్లో ఆత్మరక్షణ మరియు పర్యావరణ పై అవగాహనా




విశాఖపట్నం,విశాఖసమాచారం:రోటరీ ఇంటరాక్ట్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం వారి స్టూడెంట్స్ కి ఫైర్అండ్సేఫ్టీ మాక్ డ్రిల్, అత్యవసర పరిస్థితుల్లో ఆత్మరక్షణ మరియు పర్యావరణ పై అవగాహనా కార్యక్రమం నిర్వహణ:
జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో సీతమ్మదార, కె అర్.యం. కాలనీలోని శారదా విధ్యా నిలయం స్కూల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జేడీపీ సురేష్ గొంప, జోన్ ప్రెసిడెంట్, జె.సి.ఐ విశాఖ మెట్రో నుంచి హాజరై, అగ్నిప్రమాదం సంభవిం చినప్పుడు మాక్ డ్రిల్ని స్టూడెంట్స్ తో నిర్వహణ, రోడ్డు సేఫ్టీ, మరియు పర్యావరణ కాలుష్యము నుంచి పిల్లలు ఎలా కాపాడుకోవాలి, అదే విధంగా బాలికలకు ఇబ్బందీ కలిగే పరిస్థితి ఏర్పడినప్పుడు ఎలాంటి చర్యలు చేపట్టాలి, అనే అంశాలపై ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు శ్రీ.మేడపాటి రవీంద్ర గారు, అధ్యక్షులు, బి.జీ.పి. విశాఖ పార్లమెంటు నియోజకవర్గం వారు మాట్లాడుతూ..ప్రతి విద్యార్థికి ఫైర్ అయినప్పుడు తనను తానే కాకుండా మిగిలిన వాళ్ళను ఎలా కాపాడుకోవాలి అనే అంశంపై మాక్ డ్రిల్ డెమాన్స్ట్రేషన్ ద్వారా మరియు అనేక అంశాలపై అవగాహన కల్పించడం చాలా సంతోషాన్ని వ్యక్తం చేసారు.
ఈ కార్ర్యమంలో రోటరీక్లబ్ ఆఫ్ విశాఖపట్నం అధ్యక్షులు రోటేరియన్ బి. వినయ్ గాంధీ మాట్లాడుతూ.. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు JCI వారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ.. ఈ స్కూల్లో 100 మంది పిల్లలతో ఒక రోటరీ ఇంటరాక్ట్ క్లబ్ ను ఏర్పాటు చేసి, రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం ద్వారా గత ఏడాది నుంచి అనేక అవగాహన, వృత్తి విద్యా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్ర్యక్రమంలో JCI నుంచి చంద్రశేఖర్, ప్రవీణ, రోటిరియన్ శ్రీనివాసరావు ఉగ్గిన, రంగాచార్యులు, ప్రముఖ ఫైర్ అండ్సేఫ్టీ మాక్ డ్రిల్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు, స్టూడెంట్స్, టీచర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి పోలవరం ఒక వరం

## అనకాపల్లి జిల్లాలో 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు



## చక్కెర కర్మాగారం సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పిస్తాం.

అనకాపల్లి, (విశాఖ సమాచారం)రాష్ట్ర పర్యటనలో ఉత్తరాంధ్రకి మొదటి ప్రాధాన్యత కల్పించినట్లు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం ద్వారా ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాయకరావుపేట నియోజకవర్గం లో పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా దార్లపూడి గ్రామం వద్ద పోలవరం ఎడమ కాలువ అక్వడెక్టు నిర్మాణ పనులను, ఫోటో ఎగ్జిబిషను పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజలు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. పోలవరం రాష్ట్రానికి ఒక వరమని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తైతే అనకాపల్లి జిల్లాలోనే రెండు లక్షల ఎనభై వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. విశాఖపట్నానికి త్రాగునీరు అందుతుందన్నారు. పోలవరం నిర్మాణ పనులను 2019 నాటికి 70 శాతం పూర్తి చేయగా గత ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణ పనులను నిర్లక్ష్యం చేయడం ద్వారా ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితికి తీసుకువచ్చారన్నారు. పోలవరం ప్రాజెక్టుపై శ్వేతపత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తవుటకు సమయం పడుతుందని ఈ లోపున పురుషోత్తపట్నం, పుష్కర లిఫ్టు ఇరిగేషను ద్వారా 2500 క్యూసెక్కుల నీటిని ఈ ప్రాంతానికి తీసుకువస్తామన్నారు. దార్లపూడి గ్రామం వద్ద పోలవరం ఎడమ కాలువ అక్వడెక్టు, అండర్ పాస్ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించవలసినదిగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. 800 కోట్ల రూపాయలతో 93 కిలోమీటర్ల కాలువలను పూర్తి చేసుకుంటే లక్ష ఎకరాలకు నీరందించే విధంగా పనులను ముందస్తుగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 214 కిలోమీటర్ల ఎడమ కాలువ పూర్తయితే 23 టి ఎం సి నీటితో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు , మ్యానిఫెస్టో లో తెలిపిన విధంగా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా త్రాగునీరు అందిస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంశధార, గోదావరి, కృష్ణ, పెన్నా నదులు అనుసందానం చేసి రాష్ట్రమంతటిని సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం కాపాడతామని, దానిపై ఇతరుల దుష్ప్రచారాన్ని నమ్మవద్దని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని, పెన్షన్లు పెంచి పంపిణీ చేయడం జరిగిందని, మెగా డి ఎస్ సి కి నోటిఫికేషను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. 150 అన్నక్యాంటిన్లను ఆగష్టు 15వ తేదీ నుండి ప్రారంభిస్తామన్నారు. ప్రజల ఆదాయం పెంచే మార్గం నైపుణ్యాభివృద్ధి కోసం సెన్సస్ తయారు చేస్తున్నామని, యువతకు ఎటువంటి నైపుణ్యాలు కావాలో అందించుటకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ఉచిత ఇసుక పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఒకే రోజు పెన్షన్లు పంపిణీ చేసి దేశంలోనే చరిత్ర సృష్టించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెూం శాఖామాత్యులు వంగలపూడి అనిత , రాష్ట్ర నీటి పారుదల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సిఎం రమేష్, రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనసభ్యులు కొణతాల రామక్రిష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందర విజయకుమార్, శాసన మండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విశాల్ గున్ని, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె .వి. మురళీకృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి, రెవెన్యూ డివిజనల్ అధికారి జయరాం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పంచాంగం
శుక్రవారం 12-07-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. షష్ఠి ఉ. 09.59 త. సప్తమి |
| నక్షత్రం | : ఉత్తర ప. 02.54 |
| వర్జ్యం | : రా. 12.13 ల 01.59 |

## వరహావతారంలో జగన్నాధుడు



విశాఖ సమాచారం భీమునిపట్నం జులై 11: స్థానిక ఇంద్రద్యుమ్న మందిరం లో కొలువై ఉన్న సుభద్ర బలభద్ర సహిత జగన్నాధుడు వరహావతారం లో గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ట్రస్టీ, ప్రధానార్చకులు రొంపిచర్ల సింగరాచార్యులు ఆధ్వర్యంలో జరుగుతున్న సుభద్రా జగన్నాధస్వామి కల్యాణ రధోత్సవాల్లో భాగం గా అర్చకులు రొంపిచర్ల కృష్ణమాచార్యులు స్వామి వారిని వరహావతారం లో సర్వాంగ సుందరం గా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించి తీర్ధ ప్రసాదాలను అందజేశారు.సాయంత్రం ఆలయ ప్రాంగణం లో తోటకూర అమ్మవారి ఉత్సవం వేడుకగా జరిగింది.అనంతరం లక్ష్మీ దేవికి మహిళలచే సామూహిక కుంకుమ పూజలు జరిగాయి.

## కలెక్టర్ పేరుతో నగదు వసూళ్లు

పార్వతీపురం,విశాఖసమాచారం: సైబర్ నేరగాళ్లు రోజుకో విధంగా మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా పార్వతీపురం జిల్లా కలెక్టర్ శ్యామ్ప్రసాద్ పేరుతో డబ్బు వసూళ్లకు తెరలేపారు. కలెక్టర్ పేరు, ఫొటో పెట్టి సైబర్ నేరగాళ్లు వాట్సప్ ఖాతా సృష్టించారు. మీటింగ్లో ఉన్నాను.. అత్యవసరంగా డబ్బు పంపాలని కొందరికి మెసేజ్లు పంపించారు. సైబర్ నేరగాళ్ల మెసేజ్లు నమ్మి కొందరు వ్యక్తులు నగదు పంపించారు. విషయం తెలిసి వెంటనే స్పందించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎవరూ డబ్బు పంపవద్దని వాట్సప్ గ్రూప్ల్లో సమాచారం షేర్ చేశారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

# తల్లికి వందనం పథకం

విశాఖపట్నం, విశాఖసమాచారం:..పేదరికం కారణంగా ఏ ఒక్క పిల్లవాడు చదువుకు దూరమవ్వకుండా ఉండాలని ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తల్లికి వందనం అనే సంక్షేమ పథకాన్ని ప్రారంభించనుంది. ఈ వినూత్న పథకం తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపడంలో తల్లులకు మద్దతు ఇస్తుంది, డ్రాపౌట్ రేటును గణనీయంగా తగ్గిస్తుంది.
ఈ పథకం ద్వారా 1వ తరగతి నుండి 12వ తరగతి (ఇంటర్ 2nd ఇయర్ ) వరకు చదువుతున్న తల్లులకు ప్రభుత్వం నేరుగా రూ.15,000/- వార్షిక ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది.
..BPL (Below Poverty Line) కుటుంబాలకు చెందిన వారై ఉండాలి. దీనికిగాను రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది. విద్యార్థుల హాజరు తప్పనిసరిగా 75% మించి ఉండవలెను. ఆధార కార్డు ధ్రువీకరణ ద్వారా ఈ పథకానికి సంబంధించి ధ్రువీకరణ ఉంటుంది కావున తల్లులకు / సంరక్షకులకు ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండవలెను. పూర్తి విధి విధానాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో ఉత్తర్వులు విడుదల చేయనుంది. ప్రస్తుతానికి తల్లికి వందనం పథకం సంబంధించి ఆధార ధ్రువీకరణకు సంబంధించి ఉత్తర్వులు విడుదల చేసింది.

## ఏపీలో ఐఏఎస్ అధికారుల బదిలీలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్లో భారీగా ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. 19 మంది ఐఏఎస్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు ఇద్దరు ఐపీఎస్ అధికారులు కూడా బదిలీ అయ్యారు. విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ డీజీగా హరీశ్ కుమార్ గుప్తా, హెూంశాఖ ముఖ్య కార్యదర్శిగా కుమార్ విశ్వజిత్ నియమితులయ్యారు.
జి.అనంతరాము- అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి
ఆర్.పి. సిసోడియా- స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ కార్యదర్శిగా పోస్టింగ్
జి.జయలక్ష్మి- సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్గా బాధ్యతలు
కాంతిలాల్ దండే- ఆర్ అండ్ బీ ముఖ్యకార్యదర్శిగా బదిలీ
సురేశ్ కుమార్- పెట్టుబడులు మౌలిక సదుపాయాల కార్యదర్శి
సురేశ్ కుమార్- గ్రామవార్డు సచివాలయం పూర్తి అదనపు బాధ్యతలు
జీఏడీ కార్యదర్శిగానూ సురేశ్కు అదనపు బాధ్యతలు
సౌరభ్ గౌర్- ఐటీశాఖ, ఆర్టీజీఎస్ కార్యదర్శిగా బాధ్యతలు
యువరాజ్- పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి
హర్షవర్ధన్- మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శిగా బాధ్యతలు
పి.భాస్కర్- వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ కార్యదర్శి
పి.భాస్కర్- ఈడబ్ల్యూఎస్, జీఏడీ సర్వీసెస్ అదనపు బాధ్యతలు
కె.కన్నబాబు- సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి
గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్గానూ బాధ్యతలు
వినయ్చంద్- పర్యాటకశాఖ కార్యదర్శిగా బదిలీ
వివేక్ యాదవ్- యువజన సర్వీసులు, క్రీడలశాఖ కార్యదర్శి
సూర్యకుమారి- మహిళా, శిశుసంక్షేమం, దివ్యాంగుల సంక్షేమ కార్యదర్శిగా బదిలీ
సి.శ్రీధర్- ఇండస్ట్రీస్ డైరెక్టర్గా బాధ్యతలు
జె.నివాస్- ఆర్థికశాఖ అదనపు కార్యదర్శిగా పోస్టింగ్
విజయరామరాజు- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్గా పోస్టింగ్
హిమాంశు శుక్లా- సమాచార, పౌర సంబంధాలశాఖ డైరెక్టర్
ఢిల్లీరావు- వ్యవసాయశాఖ డైరెక్టర్గా పోస్టింగ్
వ్యవసాయశాఖ నుంచి హరికిరణ్ బదిలీ
గిరిజాశంకర్- ఆర్థికశాఖ నుంచి రిలీవ్

# ప్రభుత్వ ఉత్తర్వులు మాతృభాషలోనే ఉండాలి

**- న్యాయ వాదోపవాదాలు, తీర్పులు కూడా,**
**- మాతృ భాష పరి రక్షణ కోల్పోతే సర్వం కోల్పోతాం: యం వెంకయ్య నాయుడు**




విశాఖపట్నం,విశాఖసమాచారం:ప్రభుత్వ ఉత్తర్వులు అన్ని మాతృ భాషలోనే ఉండాలని భారత పూర్వ ఉప రాష్ట్రపతి, పద్మ విభూషణ్ ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు.
న్యాయ వాదోపవాదాలు, తీర్పులు మాతృ భాషలో ఉండాలని ఆయన అభిలషించారు. మాతృ భాష పరి రక్షణ కోల్పోతే అంతా కోల్పోతాం అని ఆయన విశదీకరించారు.
శ్రీ గోకుల్ చంద్ర రాహుల్ చంద్ర మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ మరియు సహృదయసాహితి సంయుక్త నిర్వహణలో బుధవారం విశాఖపట్నం కళాభారతి ప్రాంగణంలో విజయ నిఘంటు చంద్రిక (తెలుగు వైద్యుత మహ? నిఘంటువు) ఆవిష్కరణ కన్నుల పండువుగా జరిగింది. పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ గ్రంధవిష్కరణలో పాల్గొనడం
ఆనందంగా ఉంది అన్నారు. ఇదొక మహత్కార్యం అన్న ఆయన నేను సాహిత్య ప్రియుడిని అని అన్నారు. గ్రంథానికి వైద్యత నిఘంటువు అని పేరు పెట్టడం ముదావహం అన్నారు. బ్రిటిష్ వారు మిగిల్చి వెళ్లిన భాషలో పేరు పీఠకుండా ఉండడం ప్రశంసనీయం అన్నారు. 40 వేళ పదాలను తెలుగులో సేకరించి అందివ్వడం వల్ల తెలుగు భాషకు వరమైందని అందుకు పూనుకుని సహకరించిన డాక్టర్ సూరపనేని విజయ కుమార్ అభినందనీయులు అన్నారు. రాను రాను భాషలోని పదాలు మార్చిపోయేంతగా ఇంగ్లీష్ వల్ల ఏర్పడింది. తెలుగు భాష పదాలు మర్చిపోతున్నాము అన్నారు. భాషలో పదాల అర్థాలు తెలుసుకునేందుకు బాగా ఉపకరిస్తుంది అన్నారు. మమకారంతో పాటూ సహకారం ఉంటే భాషను పరిరక్షించుకోవాల్సివస్తుందన్నారు.
అమ్మా అనే పిలుపులో మాధుర్యం ను విడిచి మమ్మీ అంటూ వేపర్లాడ్డం దురదృష్టకరం అన్నారు. కాలం అలవాట్లు మారుతున్న తరుణంలో బోధనలోనూ మార్పు రావాల్సి ఉందన్నారు. ఇంగ్లీష్ చదవక పోతే పైకి రామనే అపోహలో ఉన్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇసుకలో రాసి అక్షరాలు నేర్చుకున్న నేను భారత ఉప రాష్ట్రపతిని అయ్యాను కదా అన్నారు. మాట్లాడే మాటల్లోని అనురాగం స్వేచ్ఛ మాతృ భాషలో ఉంటుందన్నారు. 5వ తరగతి వరకు కనీసం మాతృ భాషలోనే విద్యా బోధన ఉండాల న్నారు. ఏ దేశీయులైనా వారి మాతృ భాషలోనే నాతో మాట్లదేవారని వేరే వారు తర్జుమా చేసేవారన్నారు. భాష శ్వాస వంటిదన్నారు. పిల్లలకి ప్రాథమిక స్థాయిలో తెలుగు నేర్పే పరిస్థితి రావాలన్నారు. భాషా పురోగతి జరగాలంటే పద సంపద గురించి పెరగాలన్నారు. ఆన్లైన్ లో ఎన్నో సౌలభ్యాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఈ విజయ నిఘంటు చంద్రిక రాణించాలన్నారు. మన సంస్కృతి లో పద్యం ఉందని, ఎన్టీఆర్ పద్యాలు పాడినప్పుడు ఆస్వాదించామని గుర్తు చేశారు. భాషా మనుగడకు వాడుక ముఖ్యం అన్నారు. భాషా పరి రక్షణకు ప్రభుత్వాలు ఈ కోవలో కృషి చేయాలన్నారు. భాష ప్రాధాన్యత కనుమరుగౌతే సంస్కృతి సమాజం కూలిపోతాయన్నారు. లిప్రభుత్వ ఉత్తర్వులు కూడా మాతృభాషలోనే ఉండాలన్నారు.లి లిన్యాయ వాదోపవాదాలు, తీర్పులు మాతృ భాషలో ఉండాలి.లి మంచి పదాలు వాడుక భాషలో ఉండాలన్నారు.
కలసి కట్టుగా తెలుగు కుటుంబాలు మన పిల్లల్ని తెలుగు భాష ను అనుకరించేలా చూడాలన్నారు. వాడుకలో పదాలు అలవాటు చేసుకోవాలి, అభిమానం భాష పై పెంచుకోవాలని పిలుపు నిచ్చారు.
వేద పండితుల వేద ఆశీర్వాదంతో ప్రారంభమైన కార్యక్రమం లో ద్వారం త్యాగరాజు శిష్య బృందం మా తెలుగు తల్లికి మల్లెపూదండ.. ప్రార్థన గీతం ఆలపించారు.
ముఖ్య అతిథిగా పద్మవిభూషణ్ మాన్యశ్రీ యం వెంకయ్య నాయుడు విచ్చేసి ఆవిష్కరించిన ఈ నిఘంటువు వైద్యుత మహ? నిఘంటువు అనగా ఎలక్ట్రానిక్ నిఘంటువు, దీనిని వదాన్యులు, విజయ నిర్మాణ్ సంస్థ అధిపతి, కళా సేవకులు సూరపనేని విజయకుమార్ గారు తయారు చేయించి ప్రపంచంలో తెలుగు వారికి , భాషా ప్రేమికులకు ఒక కానుకగా సమర్పించారు.
ఈ నిఘంటువు తిరుపతిలోని వేద విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య రాణీ సదాశివ మూర్తి, వివిధ ప్రాంతాలలో నున్న భాషా పండితుల సహకారం తో నిర్మించారు.
ఈ నిఘంటువు లో మామూలు అర్థాలే కాకుండా నాట్యవర్గ, మనోషదీ విద్య,, సింహ,దివర్గ పంటి పద వర్గాల్లో పదాలను వెతుక్కుంటూముందుకు సాగవచ్చని వక్తలు పేర్కొన్నారు.
డాక్టర్ పేరాల మురళీ కృష్ణ వ్యాఖ్యానంతో నిండుదనం సమకూరిన కార్యక్రమం కు
డాక్టర్ సూరపనేని విజయకుమార్ అధ్యక్షత వహించారు.
సహృదయసాహితి అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్,, విజయనిర్మాణ్ యండి వీరమాచనేని అజయ్ కుమార్ నిర్వహణలో పాలుపంచుకున్నారు. నిఘంటువు రూపకర్త రాణి సదాశివ మూర్తి, డాక్టర్ కె సుజని నిఘంటువు లోని విశేషాలు స్వరూప పరిచయం చేశారు.
డాక్టర్ సూరపనేని విజయ కుమార్ సభాధ్యక్షకులుగా మాట్లాడుతూ నిఘంటువు రూపకల్పన ఆవశ్యకతను అంతరార్థాన్ని సభకు వివరించారు. ఇదే వేదికపై ముఖ్య అతిథి చేతుల మీదుగా బ్రోచర్ నీ ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో ఆచార్య బేతవోలు రామబ్రహ్మం, ఆచార్య వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి , ఆచార్య కోలవెన్ను మలయవాసిని, డాక్టర్ డి వి సూర్యారావు విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా డాక్టర్ పేరాల బాలమురళీకృష్ణ వ్యవహరించగా సహృదయసాహితి సభ్యులు డాక్టర్ కె జి వేణు, సి హెచ్ చిన సూర్యనారాయణ, డాక్టర్ కె వి యస్ మూర్తి , డాక్టర్ జి ప్రభాకర్ ,, బొడ్డేటి జగత్ రావు మొదలైన వారు కార్యక్రమ నిర్వహణలో పాలుపంచుకున్నారు.సహృదయ సాహితి అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ వందన సమర్పణ చేశారు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 12-07-2024


## చాతక పక్షి

ఎవరైన దేనికోసమైనా, ఎవరికోసమైనా ఎదురు చూస్తుంటే,వారిని 'చాతకపక్షి' లాఎదురుచూస్తున్నారు, అని అంటుంటారు. అంటే దీక్షకు వేచి ఉండే ఓర్పుకు ఈ చాతక పక్షి ని ఉదాహరణగా చెప్తారు. అంటే ఈ చాతకపక్షి వర్షపు చినుకుల కోసం ఎలా ఎదురు చూస్తుందో అలాగన్నమాట. చాతకపక్షి లేదా చాతకం అంటే నీటి కోకిల జాతికి చెందిన ఒక పక్షి. చాతక పక్షి నేల మీద ఉండే నీరు తాగనే త్రాగదు. వర్షం పడుతున్నప్పుడు మాత్రమే వాన చినుకుల్ని నోరుతెరచి పట్టుకుని మింగుతుంటుంది.ఈ పక్షి మన సాంప్ర˘దాయం ప్రకారం కేవలం తొలకరి వర్షపు నీటినే తాగుతుంది. ఒక తొలకరి అయ్యాక మరలా తొలకరి వరకూ వేరే నీరు ముట్టదు. అందుకే అది తక్కిన ఋతువుల్లో దాహంతో అలమటిస్తూ అరుస్తూ ఉంటుంది. ఇది క్యూకులైడ్ కుటుంబానికి చెందిన, క్లామటర్ జాతికి చెందిన, జాకబీన్ ప్రజాతి పక్షి.

భారతదేశంలో కొల్లేరు సరస్సుసమీపంలో ఈ చాతక పక్షి సంచరిస్తూ ఉంటుంది. ఈ చాతక పక్షి గురించిన ఒక కథో, కల్పనో ఏమో తెలీదు కానీ ఇలా ఉంది. ఒక ఊళ్లో ఒక స్త్రీ ఉండేది. ఆమెకు కూతురు, కోడలు ఉన్నారు. వారికి కొంత పొలం ఉంది. నాలుగు గేదెలున్నాయి. కూతురు రెండు గేదెలు కోడలు రెండు గేదెల్ని తీసుకుని నాగలికి కట్టి పొలం దున్ని పంట పండించేవారు. తల్లి ఇంటి పని చూసేది. ఒక రోజు కూతురు, కోడలు గేదెల్ని తీసుకుని పొలానికి వెళ్లారు. నాగలికి కట్టి పొలం దున్నడం మొదలు పెట్టారు. మధ్యాహ్నామైంది. ఎండ మండి పోతోంది. సూర్యుని తాపానికి కూతురు, కోడలు అలసిపోయారు. గేదెలూ అలసిపోయాయి. కొంచెం పొలం పని కూడా ఆరోజు కాలేదు. ఇంతలో డప్పుల మోత వినిపించింది. ఒక గుంపు కొండపైకి పోతున్నది. కొండ మీద పెద్ద ఉత్సవం జరుగుతున్నదనీ, కూతురికి ఆ ఉత్సవానికి వెళ్లాలనీ అనిపించింది. గేదెల్ని పొలంలోనే వదిలేసి ఇంటికి పరిగెత్తుకొచ్చి తల్లితో 'అమ్మా! కొండ మీద ఉత్సవం జరుగుతోంది. నేను వెళతాను' అంది. తల్లి మొదట 'పొలంపని వదిలేసి ఎలావెళతావు', అనగా 'చూసి వెంటనే వచ్చేసి పొలం పని చేస్తానన‌డంతో తల్లి ఒప్పుకుంది. ఐతే 'నువ్వుగేదెల్ని చెరువు కు తీసుకెళ్లి వాటి దాహం తీర్చి తెచ్చి కొట్టంలో కట్టేసి వెళ్లు' అంది. కూతురు పరిగెత్తుకుంటూ వచ్చి తాను కొండపైకి ఉత్సవానికి వెళుతున్నట్లు వదినతో చెప్పింది. గేదెల్ని చెరువుకు తీసుకెళ్ళేందుకు ప్రయత్నించింది. కానీ, అవి అలసిపోయి ఉండటాన త్వరగా నడవలేకపోయాయి. మెల్లగా నడిచాయి. వాటిని చెరువు దాకా తీసుకెళ్ళి, నీళ్ళు తాపిస్తే ఆలస్యమవుతుందని, చెరువుకు వెళ్ళ కుండానే ఇంటికి తీసుకెళ్లి వాటి దాహం తీర్చ కపోయినా 'నీళ్ళు తాపించా' నని అసత్యం చెప్పి కొట్టంలో కట్టేసి కూతురు కొండ పైకి వెళ్లింది. కోడలు మెల్లగా గేదెల్ని చెరువు దగ్గరికి తీసుకెళ్లి వాటి దాహం పూర్తిగా తీర్చి ఇంటికి తెచ్చింది. "ఎందుకు ఇంత ఆలస్యమైందని"అత్త అడిగింది."గేదెలు అలసి ఉండ టం వల్ల త్వరగా చెరువుకు నడవ లేక ఆలస్య మైందని" చెప్పింది.

కూతురు కొండపైకి వెళ్లి ఎంతో సంతోషంతో ఉత్సవంచూసింది. ఇక్కడ కొట్టంలోని కూతురి గేదెలు దాహంతో అల్లాడిపోయాయి. ఎండ వేడికి, దాహానికి తాళలేక, అవి దాహంతోనే చనిపోయాయి. చనిపోయే ముందు తమను దాహంతో కన్నుమూసేలా చేసిన కూతురు తను కూడా బతుకంతా దాహంతో అల్లా డుతూ ఉండాలని శపించాయి.

అప్పుడు కొండ మీద ఉత్సవంలో ఉన్న కూతురు 'చాతక పక్షి'గా మారిపోయింది. కూతురు తిరిగి రాకపోవడంతో తల్లి ఎంతో సేపు ఎదురుచూసింది. చాతక పక్షిగా మారిన కూతురు ఇంటికి వచ్చి ఇంటి ముందు వాలి ఎంత అరచినా తల్లి తరిమేసింది. ఆపక్షే తన కూతురని తెలుసుకోలేకపోయింది. అందుకనే చాతక పక్షులు దాహంతో అరుస్తూ ఉంటాయి అనేది ఒక కథ. ఇది కల్పనో యదార్థమో తెలీకపోయినను ఎవ్వరినీ అలా దాహంతో ఉంచరాదనీ, అసత్యాలు చెప్పరాదనీ, తను చేస్తున్న పనిని వదిలేసి ఆకర్షణకు లొంగరాదని మనకు నీతులు చెప్తున్నది. మంచైనామ చెడైనా ఏది చేస్తే అదే మనకు ప్రాప్తిస్తుందనీ దీనివలన తెలుస్తున్నది.

Jacobin Cuckooఇండోనేషియా ప్రభుత్వం ఈ పక్షిబొమ్మతో ఒక పోస్టల్ స్టాంప్ కూడా విడుదల చేసింది. వర్షాలు వచ్చేముందుగా భవిష్య సూచకంగా చాతక పక్షి అరుస్తుంటుందిట. చాతక పక్షి వలస వచ్చినపుడు రాష్ట్రానికి నైరుతి ఋతుపవనాలు సమీపించి నట్లేనని పక్షి శాస్త్రవేత్తలు కూడా చెబుతున్నారు. ఋతుపవనాల పక్షి, వానకోయిలగా కూడా పిలిచే ఈ పక్షి దక్షిణాఫ్రికా నుంచి ఏటా నైరుతి ఋతుపవనాలకు సుమారుగా ఐదునుంచిఏడు రోజుల ముందుగా వస్తుందని నమ్మకం. చాతక పక్షికి, వానలకు సంబంధం ఉన్నట్లు మహా భారతంలో, కాళిదాసు మేఘ సందేశంలో కూడా ఉంది.

పంపానది తీరంలోని అడవిలో చకోర పక్షులు నివసించేవి. అవి చంద్రుడి వెన్నెలను తప్పించి ఇంక దేనిని ఆహారంగా తీసుకునేవి కాదు. ఒక మధ్యాహ్నాపూట, ఒక చకోర పక్షి, ఒక దిరిసెన చెట్టు మీద కూర్చుని కునికి పాట్లు పడుతుంది. ఆ చకోర పక్షి తనలో తను 'ఈ రోజు అమావాస్య! చంద్రుడు రాడు. ఈ రొజుకు మాకు పస్తు' అనుకుంది. అంతలో ఆ ప్రదేశమంతా వెన్నెల వెలుగు వ్యాపించింది. ఆ చకోర పక్షి చాలా ఆశ్చర్యపోయింది. 'ఈ రోజు అమావాస్య. అది గాక, ఈ మధ్యాహ్నా పూట వెన్నెల ఎలా వచ్చిందబ్బా!' అనుకుంటూ చుట్టూ చూసింది. ఆ పక్షికి వెన్నెల చల్లదనం , వెన్నెల వెలుగుకు కారణం ఏమిటో అర్థం కాలేదు.సరే అనుకుని వాళ్ళ రాజు వద్దకు వెళ్ళింది. చకోర రాజు దాని మాటలు విని ఆశ్చర్యపోయాడు. "ఈ వింత ఏమిటో తెలుసుకోవాలి పదండి," అంటూ చకోర పక్షులన్నిటిని వెంట బెట్టుకుని ఆ దిరిసెన చెట్టు వద్దకు వెళ్ళాడు. చకోర పక్షులు అక్కడికి వచ్చే కొద్ది వెన్నెల చల్లదనం పెరగసాగింది. ఆ చెట్టు వద్దకు వెళ్ళేటప్పటికి పక్షులన్ని ఇక ఆశ్చర్యం పట్టలేక పొయాయి. చకోర రాజు "ఈ వెన్నెల చల్లదనానికి కారణం ఏమిటో మనం తెలుసుకోవాలి. ఈ చుట్టుపక్కల వెతకండి. కారణమేమిటో కచ్చితంగా తెలుస్తుంది!" అని చెప్పాడు. చకోర పక్షులన్ని వెతకసాగాయి. ఆ పక్షులన్ని పంపానది తీరంలో ఉన్న ఋష్యమూక పర్వతంవైపు వెళ్ళే కొద్దీ ఆ వెన్నెల చల్లదనం ఇంకా పెరగసాగింది. అక్కడకు చేరుకున్న పక్షులన్ని అసలు కారణం తెలుసుకుని ఆశ్చర్యపోయాయి. సుగ్రీవుడి స్నేహం కోసం వచ్చిన రాముని దేహకాంతిని ఆ పక్షులన్నీ వెన్నెల అని భావించాయి. అది తెలుసుకుని చకోర పక్షులన్నీ... అడగకుండానే ఆ రోజుకు తమ ఆకలిని తీర్చినందుకు, ఆ నీలమేఘశ్యాముని భక్తి భావంతో ప్రణమిల్లాయి.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కొత్త రికార్డును నెలకొల్పిన KVIC



విజయవాడ: మొదటిసారి రూ. 1.5 లక్షల కోట్లు దాటిన ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల టర్నోవర్,2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తాత్కాలిక గణాంకాలను విడుదల చేసిన KVIC. గత 10 సంవత్సరాలతో పోలిస్తే ఉత్పత్తిలో 315% మరియు అమ్మకాలలో 400% పెరుగుదల,10 సంవత్సరాలలో కొత్త ఉపాధి కల్పనలో చారిత్రకంగా 81% పెరుగుదలఖాదీ గ్రామోద్యోగ్ భవన్ న్యూఢిల్లీలో పదేళ్లలో 87.23% వృద్ధి

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ , సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి, విక్రయాలు మరియు నూతన ఉపాధి కల్పనలో కొత్త రికార్డును నెలకొల్పింది.

2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తాత్కాలిక గణాంకాలను ఈరోజు విడుదల చేసిన కెవిఐసి ఛైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ- గత గణాంకాలన్నింటినీ అధిగమించి, విక్రయాలలో 399.69 శాతం (సుమారు 400%), ఉత్పత్తిలో 314.79 శాతం (సుమారు 315%) పెరుగుదల నమోదైంది అని చెప్పారు. అలాగే 2013-14 ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఉత్పత్తిలో, మరియు కొత్త ఉపాధి కల్పనలో 80.96 శాతం (సుమారు 81%) వృద్ధి కనిపించిందని అన్నారు. 2013-14తో పోలిస్తే, 2022-23 ఆర్థిక సంవత్సరంలో విక్రయాలలో 332.14%, ఉత్పత్తిలో 267.52% మరియు కొత్త ఉపాధి కల్పనలో 69.75% పెరుగుదల ఉంది.

యొక్క ఈ అద్భుతమైన పనితీరు 2047 నాటికి 'అభివృద్ధి చెందిన భారతదేశం' యొక్క దృక్పథాన్ని సాకారం చేయడంలో మరియు భారతదేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో గణనీయంగా కృషి చేసిందని శ్రీ కుమార్ అన్నారు. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా కేవీఐసీ ఉత్పత్తుల విక్రయాలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 1.55 లక్షల కోట్లు దాటింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ అమ్మకాల మొత్తం రూ. 1.34 లక్షల కోట్లు. 'మోదీ ప్రభుత్వం' హయాంలో గత పది ఆర్థిక సంవత్సరాల్లో గ్రామీణ ప్రాంతాల్లోని చేతివృత్తుల వారు తయారు చేసిన దేశీయ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమ ఉత్పత్తుల విక్రయాలు 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ. 31154.20 కోట్లు కాగాబీ ఆ మొత్తం 2023-24 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ. 155673.12 కోట్లుగా నమోదు అయింది. ఇది ఇప్పటివరకు సాధించిన గొప్ప విజయం. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, KVIC యొక్క ప్రయత్నాలు గ్రామీణ ప్రాంతాలలో 10.17 లక్షల కొత్త ఉద్యోగాలను సైతం సృష్టించాయి. తద్వారా గ్రామీణ భారతదేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసింది.

గౌరవనీయులైన బాపు స్ఫూర్తి, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ హామీ, దేశంలోని మారుమూల గ్రామాల్లో పనిచేస్తున్న కోట్లాది మంది కళాకారుల అవిశ్రాంత ప్రయత్నాలే ఈ చారిత్రాత్మక విజయానికి కారణమని ఛైర్మన్ పేర్కొన్నారు. ఖాదీకి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆమోదముద్ర వేయడం వల్ల ఖాదీ ఉత్పత్తులపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ఆయన అన్నారు. ఖాదీ యువతకు, ఫ్యాషన్‌కి 'న్యూ స్టేటస్ సింబల్'గా మారింది. ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమ ఉత్పత్తులకు డిమాండ్ మార్కెట్‌లో వేగంగా పెరుగుతోంది. ఇది ఉత్పత్తి, అమ్మకాలు మరియు ఉపాధి గణాంకాలలో ప్రతిబింబిస్తుంది. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తిని పెంచేందుకు గత పదేళ్లలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో పెను మార్పులు, నిర్ణయాలు తీసుకున్నామనిబీ ఇవి సానుకూల ఫలితాలను ఇస్తున్నాయన్నారు. 'మేక్ ఇన్ ఇండియా', 'వోకల్ ఫర్ లోకల్', 'స్వదేశీ ఉత్పత్తులపై' దేశ ప్రజల విశ్వాసం పెరిగిందనడానికి ఈ గణాంకాలే నిదర్శనమని ఆయన అన్నారు.

ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమ ఉత్పత్తుల ఉత్పత్తి 2013-14 ఆర్థిక సంవత్సరంలోరూ. 26,109.08 కోట్లు కాగాబీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో అది రూ. 108,297.68 కోట్లకు చేరింది. అంటే సుమారుగా 314.79 శాతం పెరుగుదల నమోదు అయింది. అలాగే 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి రూ. 95956.67 కోట్లుగా నమోదైంది. ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమీషన్ గ్రామీణ ప్రాంతాల్లో చారిత్రాత్మకమైన పని చేసిందనడానికి నిరంతరంగా వృద్ధి చెందుతున్నఈ ఉత్పత్తి పెరుగుదలే నిదర్శనం.

గత 10 ఆర్థిక సంవత్సరాల్లో, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమ ఉత్పత్తులు ప్రతి సంవత్సరం కొత్త విక్రయ రికార్డులను సృష్టించాయి. అమ్మకాలు 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ. 31,154.20 కోట్లు, అవి 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 1,55,673.12 కోట్లుగా నమోదు అయ్యాయి. అంటే 399.69 శాతం పెరుగుదలతో అద్భుతంగా, అత్యధిక విక్రయాలు జరిపింది.

గత పదేళ్లలో ఖాదీ బట్టల ఉత్పత్తిలో అనూహ్యమైన పెరుగుదల కూడా ఉంది. కాగా ఖాదీ బట్టల ఉత్పత్తి 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ. 811.08 కోట్లు కాగాబీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో అది 295.28 శాతం పెరుగుదల నమోదు చేసి రూ. 3,206 కోట్లకు చేరుకుంది. ఇది ఇప్పటివరకు ప్రదర్శితమైన అత్యుత్తమ పనితీరు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఖాదీ బట్టల ఉత్పత్తి రూ. 2915.83 కోట్లు.

గత పది ఆర్థిక సంవత్సరాల్లో ఖాదీ వస్త్రాలకు డిమాండ్ కూడా చాలా వేగంగా పెరిగింది. దీని విక్రయాలు 2013-14 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ. 1,081.04 కోట్లు కాగాబీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో అది 500.90 శాతం పెరుగుదలతో రూ. 6,496 కోట్లకు అది చేరింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 5,942.93 కోట్ల విలువైన ఖాదీ బట్టల అమ్మకాలు జరిగాయి. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఖాదీని పెద్ద పెద్ద వేదికల నుండి ప్రచారం చేయడం అనేది ఖాదీ బట్టల అమ్మకాల పై విస్తృత ప్రభావం చూపింది. గతేడాది దేశంలో జరిగిన జీ-20 సదస్సు సందర్భంగా ప్రధాని ఖాదీని ప్రమోట్ చేసిన తీరు ప్రపంచ దేశాలను ఖాదీ వైపు ఆకర్షించింది.

ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్ యొక్క ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లో గరిష్టంగా ఉపాధి అవకాశాలను కల్పించడం. గత పదేళ్లలో కేవీఐసీ కూడా ఈ విషయంలోనూ రికార్డు సృష్టించింది. 2013-14 ఆర్థిక సంవత్సరంలో సంచిత ఉపాధి 1.30 కోట్లు కాగా, 2023-24లో 43.65 శాతం వృద్ధితో అది 1.87 కోట్లకు చేరుకుంది. అదేవిధంగా 2013-14 ఆర్థిక సంవత్సరంలో 5.62 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 80.96 శాతం వృద్ధితో 10.17 లక్షలకు చేరుకుంది. ఖాదీ బట్టల తయారీలో 4.98 లక్షల మంది గ్రామీణ ఖాదీ కళాకారులు (స్పిన్నర్లు మరియు నేత కార్మికులు) మరియు కార్మికులు కూడా పనిచేస్తున్నారు.

న్యూఢిల్లీలోని ఖాదీ మరియు గ్రామోద్యోగ్ భవన్ వ్యాపారం కూడా గత పదేళ్లలో అపూర్వమైన వృద్ధిని సాధించింది. ఇక్కడ వ్యాపారం 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ. 51.13 కోట్లు కాగా, అది 87.23 శాతం పెరిగి 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 95.74 కోట్లకు చేరింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఖాదీ గ్రామోద్యోగ్ భవన్ న్యూఢిల్లీ వ్యాపార విలువ రూ. 83.13 కోట్లు.

## సమాచార శాఖ కమీషనర్ పై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించటం శుభ పరిణామం

### ఆయనతోపాటు మీడియా సలహాదారులపై విచారణ జరపాలి.. జాప్

విజయవాడ, విశాఖసమాచారం: గత ఐదు సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ కమిషనర్ గా విజయకుమార్ రెడ్డి చేసిన అధికార దుర్వినియోగం, అవినీతి పై రాష్ట్రప్రభుత్వం విజిలెన్స్ దర్యాప్తుకు ఆదేశించటం నిజంగా అభినందనీయం. విచారణకు అమోదం తెలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ధన్యవాదాలు తెలిపుతోంది. గతంలోనే జాప్ విజయకుమార్ రెడ్డి నేత్రుత్వంలో సమాచార శాఖ తీసుకొన్న నిర్ణయాలపై హైకోర్టులో కేసు వేసింది. పాత్రికేయులకు గుర్తింపు కార్డులు, సంక్షేమానికి సంబంధించిన కమిటీలలో గుర్తింపు పొందిన పాత్రికేయ సంఘాలకు ప్రాతినిధ్యం లేకుండా చేసింది కూడా విజయకుమార్ రెడ్డే. అక్రిటిటేషన్ల ను 22 వేల నుంచి ఆరు వేలకు తగ్గించి పాత్రికేయుల పొట్టగొట్టారు. కరోనాలో సాయం అందకుండా అడ్డుకొన్నారు. పత్రికలకు ప్రకటనలు జారీ చెయ్యటంలో తీవ్ర వివక్షత చూపి చిన్న పత్రికలను దూరం పెట్టారు. ప్రకటన ల జారీలో కూడా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు న్నందున వాటిన్నింటిపై సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నాం. ఆయనతో పాటు మీడియా సలహాదారులుగా వైసీపీ ప్రభుత్వంలో పనిచేసి కోట్ల రూపాయల ప్రజా ధనం వేతనాలు, భత్యాల రూపంలో అందుకొన్న వారి చర్యలపై విచారణ జరపాలని కోరుతున్నాం

ఎండీవీఆర్ఎస్ పున్నంరాజు, అధ్యక్షుడు, ఎం. యుగంధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ , విజయవాడ.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) టెండరు ప్రకటన నెం. eT-SRDME-WAT-273-2024, తేదీ: 04.07.2024

పని పేరు: వాల్తేరు డివిజన్‌లోని విశాఖపట్నం, విజయనగరం, అరకు, జగదల్‌పూర్, రాయగడ, సింహాచలం మరియు శ్రీకాకుళం రోడ్ స్టేషన్లు వద్ద ISO 14001:2015 కొరకు సర్టిఫికేషన్ సర్వీసెస్.

టెండరు విలువ: ₹ 97,229/-,

బయానా: ₹ 2,000/-.

పూర్తి చేయు కాలం: 36 (ముప్పైఆరు) నెలలు.

(2) టెండరు ప్రకటన నెం. eT-SRDME-WAT-282-2024, తేదీ: 04.07.2024

పని పేరు: విశాఖపట్నం రైల్వే స్టేషన్ కొరకు గ్రీన్ రైల్వే స్టేషన్ రీ-సర్టిఫికేషన్.

టెండరు విలువ: ₹3,54,000.00

బయానా: ₹ 7,100/-

పని పూర్తి చేయు కాలం: 04 (నాలుగు) నెలలు.

టెండరు ముగింపు తేదీ & సమయం: 06.08.2024న 1500 గంటలు (వ.నెం. 1 కొరకు), & 09.08.2024న 1500 గంటలు (వ.నెం.2 కొరకు).

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది. వెబ్‌సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు, వాల్తేరు

PR-290/P/24-25


## భక్తులకు వామనావతారంలో శ్రీ జగన్నాథుడు



అనకాపల్లి (విశాఖ సమాచారం) జగన్నాథ స్వామివారి రథ యాత్ర మహొత్సవ భాగం గా గూడ్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్ర జ్యామ్న హాలు లో కొలువైన సుభద్రా బరభద్ర జగన్నాథ స్వామి వారి నవరాత్రి మహొత్స వాలలో భాగంగా గురు వారం భక్తులకు వామనా వతారం లో శ్రీ జగన్నాథుడు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకుడు బంటుపల్లి సత్యనారాయణ నేతృత్వం లో అర్చ కులు స్వామి వారికి విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ ఉత్సవ్ కమిటీ ఛైర్మన్ దాడి బుజ్జి, (వైభవ్ ఆలయం ఈవో రాజ సులోచన, ఆలయ డైరెక్టర్లు. బొండా రమేష్, అనకాపల్లి మోహన్ రావు, బొడ్డేడ వెంకట చలపతిరావు, కాండ్రేగుల వెంకట వీర అప్పారావు, బుగత కోటేశ్వర రావు, యల్లమల్లి ధనలక్ష్మి, ఋద్ద లక్ష్మి అప్పారావు, శరగడం కృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## ఒక్క రూపాయి ఆదాయపు పన్ను వివాదం..




ఆదాయపన్ను శాఖతో రూపాయి విలువైన వివాదం పరిష్కారానికి ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి చార్టెడ్ అకౌంటెంట్‌కు ఏకంగా రూ. 50 వేలు సమర్పించుకున్నాడు. ఈ విషయాన్ని ఆయన స్వయంగా ఎక్స్ ద్వారా వెల్లడించాడు. తాను జోక్ చేయడం లేదని చెప్పుకొచ్చాడు. అపూర్వ్ జైన్‌కు ఇన్‌కమ్ ట్యాక్స్ కార్యాలయం నుంచి ఇటీవల ఓ నోటీసు వచ్చింది. అయితే, అది ఎందుకొచ్చిందో తెలుసుకునేందుకు దానిని పట్టుకుని చార్టెడ్ అకౌంటెంట్ వద్దకు వెళ్లాడు. ఆ నోటీసు సంగతేంటో తెలుసుకునేందుకు ఆ సీఏ ఏకంగా రూ. 50 వేలు ఫీజుగా తీసుకున్నాడు. చివరికి తేలిందేంటంటే ఆ వివాదం కేవలం ఒక్క రూపాయికి సంబంధించినదని! అసలు విషయం తెలిశాక అపూర్వ్ నోరెళ్లబెట్టాడు. రూపాయి కోసం రూ. 50 వేలు పోగొట్టుకున్నట్టు తెలిసి నెత్తీనోరు బాదుకున్నాడు.

ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పెట్టి తన ఆవేదన వెళ్లగక్కాడు. ఇది చూసిన నెటిజన్లు రెండుగా విడిపోయి చర్చకు తెరదీశారు. కొందరు ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేయగా, మరికొందరు జైన్‌ను తప్పుబడుతున్నారు. వివాదంలో ఉన్న మొత్తం గురించి అతడు ముందే ఎందుకు చెప్పలేదని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి చిన్న మొత్తాల విషయంలో సీఏ జోక్యం లేకుండానే పరిష్కరించుకోవచ్చని చెబుతున్నారు. చాలామంది ట్యాక్స్ టెర్రరిజం బారిన పడుతున్నారని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు.

## నృసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథస్వామి




విశాఖపట్నం ,విశాఖసమాచారం: లోకానికి వెలుగులు ప్రసాదించే ఆ జగన్నాథస్వామి తన దివ్య అవతారాల తో భక్తులు కు కనువిందు చేస్తున్నారు. ఇక అవతారాల్లో అన్నిటి కంటే ముఖ్యమైన వరాహ, నారసింహ అవతారాల్లో జగన్నాథ స్వామి ని దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు పరవశించి పోయారు. బుధవారం వరాహ గురువారం నృసింహ అవతారాల్లో స్వామి దర్శనం ఇచ్చారు.స్థానిక టర్నర్ సత్రం కళ్యాణ మండపంలో జరుగుతున్న శ్రీ జగ న్నాథ స్వామి వారి రథయాత్రలో భాగంగా గురువారం శ్రీ స్వామి వారు నృసింహావ తారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తు లు పోటెత్తారు.తెల్లవారుజామునుండే స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు దీరారు.సాలిపేట వరకు క్యూ లైన్లు చేరుకున్నాయి. గురువారం కావడంతో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు.మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం ఫెస్టివల్ ఆఫీసర్ మరియు దేవదాయ శాఖ సహాయ కమీషనర్ కె.శిరీష, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.రాజగోపాల్ రెడ్డిల పర్యవేక్షణలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.శ్రీ ఎంబరుమన్నార్ స్వామి, కోదండరామ స్వామి ఆలయాల ఈఓ నీలిమ, శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానం ఈఓ కె.గాయత్రి, శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానం ఈఓ రమాబాయిలు రథోత్సవంలో పాల్గొని భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందజేశారు.

**గంట్ల ప్రత్యేక పూజలు** :ఈ నేపథ్యంలోనే సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను భాబు జగన్నాథ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరాహ, నరసింహ అవతారాలు ఎంతో విశిష్టమని గంట్ల శ్రీను భాబు పేర్కొన్నారు. అటువంటి రెండు అవతారాల కలయిక సిరి లోలికించే స్వామి సింహాద్రి నాథుడు అన్నారు.. జగన్నాథ

pages.qxd 7/11/2024 10:23 PM Page 4



# ఈ ఆహారాలతో కళ్లు ఆరోగ్యంగా, నక్షత్రాల్లా మెరిసిపోతాయి



మనిషి శరీరంలో ఉన్న జ్ఞానేంద్రియాల్లో కళ్లు చాలా ముఖ్యమైనవి. అవి లేకపోతే మనం ఏవీ చూడలేము. ప్రపంచం అంతా నల్లగానే కనిపిస్తుంది. ఆ అద్భుతమైన రంగుల లోకాన్ని చూడాలంటే ఖచ్చితంగా నేత్రాలు కావాల్సిందే. కళ్లు లేని వాళ్లు పడే బాధ చూస్తుంటేనే అది అర్థం అవుతుంది.

ఏ పనీ చేసుకోలేక వారు పడే ఇబ్బందులు అంతా ఇంతా కాదు. మరొకరి సాయం లేకుండా వారి పనులు కూడా వారు చేసుకోలేరు. అలాంటి సమస్యలు మీరు కూడా పడొద్దు అనుకుంటే కళ్లను కాపాడుకోవాల్సిందే. కళ్ల ఆరోగ్యం ఎంత బాగుంటే మీ జీవితం అంత బాగుంటుంది.

అయితే అవి కళ్లు ఆరోగ్యంగా ఉండాలన్నా, నక్షత్రాల్లా మెరిసిపోవాలన్నా కొన్ని ఆహారాలు తప్పనిసరి. కళ్ల ఆరోగ్యం బాగుంటనే మనిషి కూడా చాలా అందంగా కనిపిస్తాడు. కళ్లపైనే చాలా మంది అందం కూడా ఆధారపడి ఉంటుంది. మరి చేప కళ్ల లాంటి అందమైన కళ్లు కావాలన్నా, అవి బాగా కనిపించాలన్నా తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు ఏవో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

1. **ఆకుకూరలు:** ఆకుకూరలు దృష్టిని మెరుగు పరచడానికి చాలా బాగు ఉపయోగపడతాయి. అందులో ఉండే విటామిన్లు, యాంటీ ఆక్సిడెంట్ల వల్ల కళ్లు చక్కగా కనిపిస్తాయి. ముఖ్యంగా వీటిలో ఉండే లుటిన్ కూడా నేత్రాల ఆరోగ్యానికి మంచిది.

2. **క్యారెట్:** క్యారెట్‌లో విటమిన్ 'ఏ', బీటా కెరోటిన్ రూపంలో ఉంటుంది. విటామిన్ 'ఏ' కంటి చూపునకు తోడ్పడుతుంది. దీని వల్ల రెటీనాలో ఉండే వర్ణ ద్రవ్యాల్ని ఏర్పరచడానికి సహాయ పడుతుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి ఇన్ఫెక్షన్లు కూడా రాకుండా రక్షిస్తుంది.

3. **చిలకడదుంప:** చిలకడదుంపలో ఉండే విటమిన్ ఏ, విటమిన్ సీ, లుటిన్ లు అధికంగా ఉంటాయి. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది.

4. **బాదాం:** బాదాం పప్పులో విటమిన్ ఇ ఉంటుంది. బాదాం తరచుగా తీసుకుంటే వయసు మీద పడడం వల్ల వచ్చే మచ్చల క్షీణత, కంటి శుక్లం సమస్యను నివారిస్తుంది.

5. **గుడ్లు:** గుడ్లలో లుటిన్, జియాక్సంతిన్ సమృద్ధిగా ఉంటాయి. ఇది వయసు సంబంధిత దృష్టి లోపం ప్రభావాన్ని తగ్గిస్తుంది. వీటిలో విటమిన్ సి, ఇ, జింక్ కూడా పుష్కలంగా ఉంటాయి.

6. **సిట్రస్ పండ్లు:** సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ ఇ లాగా విటమిన్ సి అనేది యాంటీ ఆక్సిడెంట్. ఇది వయసు సంబంధిత దృష్టి సమస్యలతో పోరాడుతుంది.

7. **చేపలు:** చేపల వల్ల కూడా కంటి ఆరోగ్యం చాలా బాగుంటుంది. వీటిలో ఉంటే ఒమేగా-3 కోవ్వు ఫ్యాటీ అమ్లాలు, యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కళ్లు మసకగా కనిపించే సమస్య ఉన్న వారికి ఆ సమస్యను దూరం చేస్తుంది.

ఇంకెందుకు ఆలస్యం? పైన చెప్పిన ఆహార పదార్థాలన్నింటినీ వారంలో ఒక్కసారైనా తినండి. అంటే ఒక్కో రోజు ఒక్కో రకమైన ఆహారం తీసుకుంటే కేవలం కళ్ల ఆరోగ్యమే కాదండోయ్, మీ శరీర ఆరోగ్యం కూడా చాలా బాగుంటుంది.

# హిమోగ్లోబిన్ లేకపోతే ఎన్ని రకాల సమస్యలో ?



మీరు ఎప్పుడైనా ఏదైనా అనారోగ్య సమస్య వచ్చినప్పుడు డాక్టర్ వద్దకు వెళ్తే డాక్టర్ పలు వైద్య పరీక్షలు నిర్వహించడం, అందులో ఎక్కువ ఛాన్సెస్ మీకు హిమోగ్లోబిన్ లోపం ఉందని చెప్పడం చూసే ఉంటారు. దానికి కారణం హిమోగ్లోబిన్ లేకపోవడం వల్ల శరీరంలో చోటుచేసుకునే మార్పులే ఆరోగ్య సమస్యల రూపంలో బయటపడుతుంటాయి.

ఇంతకీ హిమోగ్లోబిన్ లోపం ఎందువల్ల ఏర్పడుతుంది అంటే ఐరన్ లోపం వల్ల హిమోగ్లోబిన్ లోపిస్తుంది. ఐరన్ ఉన్న ఫుడ్స్ తినకపోతే ముందుగా శరీరంలో ఐరన్ లోపిస్తుంది. ఆ తరువాత అది కాస్తా హిమోగ్లోబిన్ లోపానికి దారితీస్తుంది. అందుకే ఐరన్ ఫుడ్స్ ఎక్కువగా తినాలి. అలాగే విటమిన్ B12, ప్రోటీన్స్ వంటి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడానికే అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

**త్వరగా అలిసిపోతుంటారు**

శరీరంలో ఎర్ర రక్త కణాలు కానీ లేదా హిమోగ్లోబిన్ కానీ తక్కువగా ఉన్నప్పుడు శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సీజన్ అందడం ఇబ్బందిగా మారుతుంది. ఈ కారణంగానే హిమోగ్లోబిన్ లోపంతో బాధపడే వారు త్వరగా అలిసి పోతుంటారు. అంతేకాకుండా హిమోగ్లోబిన్ లోపంతో బాధపడే వారిలో తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కళ్లు తిరగడం, చర్మం పేలిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి.

**స్త్రీ, పురుషుల్లో హిమోగ్లోబిన్ నార్మల్ లెవెల్స్ ఎంత ఉంటాయి ?**

పురుషుల్లో నార్మల్ హిమోగ్లోబిన్ లెవెల్స్ 14.0 గ్రామ్స్ పర్ డెసిలిటర్ నుండి 17.5 gm/dl ఉంటాయి. స్త్రీల విషయానికొస్తే నార్మల్ హిమోగ్లోబిన్ లెవెల్స్ 12.3 gm/dl నుండి 15.3 gm/dl ఉంటాయి.

మెడిసిన్స్‌పై ఆధారపడకుండా హిమోగ్లోబిన్‌ని సహజంగా పెంచుకోవాలంటే పాలకూర లాంటి ఆకు కూరలు బాగా తినాలి. పాలకూరలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

పచ్చి బఠానీలు, పుప్పు ధాన్యాలు, బీన్స్ వంటి గింజల్లోనూ ఐరన్ అధికంగా ఉంటుంది. మీ ఆహారంలో వీటిని ఒక భాగంగా చేసుకుంటే ఆరోగ్యానికి మంచిది. డ్రై ఫ్రూట్స్‌తో పాటు ఎండు ద్రాక్షల్లోనూ ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

**ఎలాంటి పండ్లు తింటే హిమోగ్లోబిన్ లెవెల్స్ పెరుగుతాయంటే**

యాపిల్స్, ద్రాక్ష పండ్లు, అరటి పండ్లు, దానిమ్మ పండ్లు, పుచ్చకాయలు వంటి పండ్లు తింటే హిమోగ్లోబిన్ లెవెల్స్ సహజంగా పెరుగుతాయి.

ఐరన్‌కి, హిమోగ్లోబిన్‌కి ఎలాగైతే లింక్ ఉందో అలాగే ఐరన్‌కి, విటమిన్ సి కూడా అంతే లింక్ ఉంది. ఐరన్ లోపంతో హిమోగ్లోబిన్ లోపం ఏర్పడినట్టుగానే ఒంట్లో విటమిన్ సి తగినంత మోతాదులో లేకపోతే మీరు తినే ఆహారంలో ఉన్న ఐరన్‌ని మీ శరీరం స్వీకరించలేదు. అందుకే ఐరన్ ఫుడ్స్ తీసుకునే క్రమంలో విటమిన్ సి పుష్కలంగా ఉండే ఆరెంజెస్, నిమ్మరసం, స్ట్రాబెర్రీ పండ్లు, టమాటాలు వంటివి ఆహారంలో ఒక భాగం చేసుకోవడం మర్చిపోవద్దు.

# సీతాఫలంతో క్యాన్సర్ కణాలకి చెక్



ఆరోగ్య పరిరక్షణ కోసం నిత్యం పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. వాటితో ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు పొందడంతో పాటు సమస్యలను నివారించవచ్చు. ఎందుకంటే పండ్లలో మానవ శరీరానికి కావలసిన ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాంటి పండ్లలో సీతాఫలం కూడా ఒకటి. సీతాఫలం తినడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి.

సీతాఫలంలో మానవ శరీరానికి అవసరైమన విటమిన్స్, మినరల్స్, ఇతర ప్రయోజనకర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ కారణంగా సీతాఫలం మన ఆరోగ్యాన్ని రక్షించగల శక్తిని కలిగి ఉంటుంది.

సీతాఫలంలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు మన శరీర రోగనిరోధక శక్తిని మెరుగుపరిచి సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి.

అలాగే ఫైబర్‌ని ఎక్కువగా కలిగిన ఈ ఫలాలు శరీర జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి మలబద్దకం, అజీర్తి, కడుపు మంట వంటి జీర్ణ సంబంధ వ్యాధులను నివారిస్తాయి.

ఇంకా సీతాఫల్‌లోని అసిమైసిన్, బులాటాజిమ్ అనే యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ నిరోధకాలుగా పనిచేస్తాయి. ఫలితంగా శరీరంలో ఏవైనా క్యాన్సర్ కణాలు ఏర్పడినా వాటిని నివారిస్తాయి.

ఇవే కాక ఈ పండ్లలో మెగ్నిషియం, పోటాషియం వంటి మినరల్స్ కూడా ఉన్నందున ఇవి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. అదనంగా గుండె సంబంధింత సమస్యలను నిరోధిస్తాయి.

# బంగాళ దుంపలతో అప్పడాలు.. తయారు చేసుకోండిలా!



బంగాళాదుంపలతో తినే కూరలే కాదు చిరుతిళ్లు కూడా చాలా ఉన్నాయి. మార్కెట్లలో లభించే లేస్ వంటి చిప్స్ లలోనే కాదు బిస్కెట్ల తయారీలోనూ బంగాళాదుంపలను వాడుతున్నారు. ఆలు గడ్డలతో తయారు చేసే ఫ్రెంచ్ ఫ్రైస్ టేస్ట్ గురించైతే ఇక ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పేరు వింటేనే నోట్లో నీళ్లూరిపోతాయి. ఇవన్నీ కాదు గానీ ఇంట్లోనే బంగాళా దుంపలతో అప్పడాలు తయారు చేసుకుని వాటిని వేడివేడి నూనెలో వేయించి పప్పు, సాంబార్ రైస్‌లో నంచుకుని తింటే ఎలా ఉంటుంది? ఒక్కసారి ఊహించుకోండి. ఇంకెందుకు లేటు? ఇలా తయారు చేసేసుకోండి మరి.

బంగాళ దుంపల అప్పడాల తయారీకి కావలసిన పదార్థాలు:

పెద్ద బంగాళాదుంపలు-1కిలో, ఉప్పు-3 టీ స్పూన్లు, నూనె-డీప్ ఫ్రైకి తగినంత

**తయారీ విధానం:** బంగాళదుంపలపై పొట్టును శుభ్రంగా చెక్కు తీసేసి నీటిలో వేసుకోవాలి. ఒక్కొక్క దుంపను తీసుకుని స్లైసర్‌తో చిన్న చిన్న స్లైస్ లుగా కట్ చేసుకుని వాటిని నీటిలో వేసి కడగాలి.

మరో గిన్నెలో నీరు పోసి అందులో కొద్దిగా ఉప్పువేసి వేడి చేయాలి. అవి వేడయ్యాక స్లైస్‌గా చేసిన బంగాళదుంప ముక్కలను వేసి రెండు నిమిషాలు ఉడకించాలి.

ఆ నీటిని వడగట్టి శుభ్రంగా ఉన్న కాటన్ వస్త్రాన్ని తీసుకుని బంగాళదుంప స్లైస్‌లను ఒక్కొక్కటిగా దానిపై వడియాల మాదిరిగా ఉంచి ఎండలో పెట్టాలి. లేదా ఫ్యాన్ కిందైనా పూర్తిగా ఎండేంతవరకూ ఆరనివ్వాలి. కానీ ఎండలో పెడితే అవి పూర్తిగా ఆరతాయి.

ఇలా తడి లేకుండా ఆరబెట్టిన లేదా ఎండబెట్టిన బంగాళాదుంప స్లైస్‌లను డబ్బాలో గాలి తగలకుండా వేసి నిల్వ ఉంచుకోవాలి. ఇవి 6 నెలల వరకూ తాజాగా ఉంటాయి. ఎంతో సింపుల్‌గా ఇలా ఆలూ అప్పడాలను తయారు చేసుకుని అన్నం తినేటపుడు నూనెలో వేయించుకుని తింటే ఆ రుచే వేరు.

# కొబ్బరినూనెతో వంట చేస్తే సూపర్ బెనిఫిట్స్



కొబ్బరినూనెతో వంట అనగానే ఛీ అలా ఎవరు తింటారు అనుకున్నారు కదూ. కానీ మనం రోజూ వంటల్లో వాడే సన్ ఫ్లవర్, పామాయిల్, వేరుశెనగ నూనెల కంటే కొబ్బరినూనెతో తయారు చేసే వంటతినడం ఆరోగ్యానికి చాలా మంచిది. కేరళ రాష్ట్రం వైపు ఎక్కువగా కొబ్బరినూనెనే వంటలో వాడుతారు. ఇందులో 90 శాతం సంతృప్త కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇతర వంట నూనెలల్లో ఇవి నామమాత్రంగానే ఉంటాయి. కొబ్బరి నూనెలో ఉండే లారిక్ ఆమ్లం శరీరంలో పేరుకుపోయిన కొవ్వుని కరిగించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.

ఊబకాయాన్ని తగ్గించడంలో కొబ్బరినూనెకు సాటి మరొకటి లేదు. సోయాబీన్ నూనెతో పోల్చితే కొబ్బరినూనెకే కొవ్వును కరిగించే శక్తి ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా పొట్టను తగ్గించడంలో కొబ్బరినూనె సహాయపడుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది.

కొబ్బరి నూనె వంటలో ఉపయోగించడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. కొబ్బరినూనెలో లభించే ఆరోగ్యకరమైన కొవ్వులు జీర్ణ వ్యవస్థలోని చెడు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. అలాగే కడుపులో మంటను కూడా తగ్గిస్తాయి.

మూర్ఛ, అల్జీమర్స్ వంటి వ్యాధులను నివారించాలంటే కొబ్బరినూనెతో చేసిన వంటకాలు తినడం మంచిది. అలాగని రెండు, మూడు గరిటల నూనెను ఒకేసారి వాడకూడదు. ఒకటిరెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వినియోగించి ఆహారాన్ని తయారు చేసుకోవాలి.

కొబ్బరి నూనెలో ఉండే లారిక్ యాసిడ్ దంతాల పటుత్వాన్ని పెంచుతాయి. ముఖ్యంగా మెదడు పనితీరును కొబ్బరి నూనె మెరుగుపరుస్తుంది. అందుకే కొబ్బరినూనెతో చేసిన వంటకాలు తినేవారిలో తెలివితేటలు ఎక్కువగా ఉంటాయి.

# మీరు తరచుగా తలనొప్పితో బాధపడుతున్నారా?



మనిషి పుట్టిన తర్వాత అనారోగ్యానికి గురికావడం సర్వసాధారణం. అదేవిధంగా చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు కూడా తలనొప్పి వస్తుంది. ఈ నొప్పి ఏ పనిపైనా స్పష్టంగా ఆలోచించడానికి అనుమతించదు. అందుకే తలనొప్పి వచ్చిన వెంటనే తగిన మాత్ర కోసం వెతకడం ప్రారంభిస్తాం. కానీ అది తప్పు. తలనొప్పులు జీవితంలో ఒక్కసారైనా రావనేది ఉండదు. ప్రతిసారీ మాత్రలు వేసుకోవడం శరీరానికి మంచిది కాదని వైద్యులు సూచిస్తున్నారు. బదులుగా తలనొప్పి, దాని దుష్ప్రభావాల నుండి బయటపడటానికి మరింత శక్తివంతమైన హెూం రెమెడీస్ కోసం వెళ్లడం మంచిది.

తలనొప్పి అనేక కారణాల వల్ల రావచ్చు. అయితే మీరు దానిని గుర్తించి దానికి తగిన పరిష్కారాన్ని కనుగొనాలి. చాలా సార్లు మనం ఎండ, వేడి, శబ్దం మొదలైన వాటి వల్ల తీవ్రమైన తలనొప్పి సమస్యను ఎదుర్కొంటాము. కొన్నిసార్లు తలనొప్పి అధిక శరీర ఉష్ణోగ్రత లేదా పిత్త ప్రభావం కారణంగా కూడా కనిపిస్తుంది. కొంతమందికి చల్లని వాతావరణం అంటే వర్షాకాలం, చలికాలం లేదా ఏసీ నుంచి సైనస్ తలనొప్పి వస్తుంది. ఇలాంటి అనేక సమస్యలకు హెూం రెమెడీస్‌తో పరిష్కారం లభిస్తుంది. ఇవి ఆరోగ్యానికి హాని కలిగించకుండా తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

తరచూ తలనొప్పి వచ్చిన ప్రతిసారీ తులసి ఆకులను ఒక కప్పు నీటిలో వేసి మరిగించాలి. అందులో తేనె కలుపుకుని తాగితే తలనొప్పి తగ్గుతుంది.

శరీర ఉష్ణోగ్రత వల్ల తలనొప్పి వస్తుంటే, మజ్జిగ లేదా మంచినీళ్లు తాగడం లేదా మీ ఇంట్లో పటిక నూనె ఉన్నట్లయితే దానిని తలకు, పాదాలకు రాసుకుంటే తలనొప్పి సమస్య నుంచి బయటపడవచ్చు.

దీనికి మరో అద్భుతమైన రెమెడీ లవంగాలు. మీరు దానిని పాన్‌లో కొద్దిగా వేడి చేసి, ఆపై ఈ వేడి లవంగ మొగ్గలను శుభ్రమైన రుమాలులో చుట్టండి. కొంత సమయం పాటు దాని వాసనను ఆస్వాదించండి. ఇలా చేయడం వల్ల తలనొప్పి చాలా త్వరగా తగ్గిపోతుంది. ఇది చిన్న పిల్లలకు కూడా చేయవచ్చు. అంతే కాకుండా లవంగం, కొబ్బరినూనె కలిపి ఆ మిశ్రమాన్ని నుదుటిపై రాసుకుని జజ్జి పాలలో లవంగం ఉప్పు కలిపి తాగితే తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

ఎండుమిర్చి, పుదీనాతో టీ తయారు చేసి తాగడం వల్ల కూడా తలనొప్పి నుంచి బయటపడవచ్చు. లేదా రోజూ తీసుకునే టీలో కొన్ని పుదీనా ఆకులు, మిరియాల పొడి వేసి బాగా మరిగించి తాగవచ్చు.

తమలపాకులను మిశ్రమం లేకుండా తీసుకుంటే తలనొప్పి కూడా తగ్గుతుంది.

6-7 ఎండుద్రాక్షలను ఉదయం లేదా రాత్రి లేదా రెండుసార్లు తీసుకుంటే తరచుగా వచ్చే తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఒక నెల రోజులు ఆగకుండా రోజూ చేయాలి. ఇది జీర్ణక్రియను కూడా సులభతరం చేస్తుంది. కొన్నిసార్లు జీర్ణక్రియ బలంగా లేనప్పుడు కూడా తలనొప్పి కనిపిస్తుంది.

మరో సింపుల్ హెూం రెమెడీ ఏంటంటే.. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలుపుకుని తాగాలి. ఇది తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కొన్నిసార్లు కడుపులో గ్యాస్‌తో తలనొప్పి వస్తుంది. అందుకే దీనిని తగ్గించుకోవడానికి నిమ్మరసం, గోరువెచ్చని నీరు చాలా ఉపయోగపడతాయి.

తలనొప్పి నుంచి ఉపశమనం పొందేందుకు తులసి, అల్లం మంచి పదార్థాలు. ఈ రెండూ తలనొప్పిని తగ్గిస్తాయి. తులసి ఆకు, అల్లం రసం కలపండి. తర్వాత దీన్ని నుదుటిపై రాసుకుంటే తలనొప్పి తగ్గుతుంది. దీనిని తినవచ్చు. కానీ తలకు అప్లై చేయడం వల్ల ఎక్కువ ఫలితాలు వస్తాయి.

ఇవన్నీ కాకుండా మరో ఎఫెక్టివ్ హెూం రెమెడీ చింతపండును నుదుటిపై రుద్దడం. ఇలా చేయడం వల్ల తలనొప్పి త్వరగా తగ్గిపోతుంది.

జాజికాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మీకు తెలిసి ఉండవచ్చు. అంతే కాకుండా మీకు తలనొప్పి వచ్చినా, జాజికాయ పొడిని వేడి నీటిలో కలిపి తీసుకుంటే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.

# కూరల్లో సాధారణ ఉప్పుకి బదులు దీనిని వాడండి



ఇప్పుడు ఏ వయసువారిని కదిలించినా ఒళ్లు నొప్పులు, కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు అంటుంటారు. ఒకప్పుడు వయసు పైబడిన వారిలో కనిపించే అనారోగ్య సమస్యలు ఇప్పుడు యుక్తవయసైనా రాకుండానే వచ్చేస్తున్నాయి. అందుకు కారణాలు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మన తినే ఆహారం, జీవనశైలే కారణం. ఉప్పు లేకపోతే ఏ వంటకూ రుచి ఉండదు. అలాంటి ఉప్పు కూడా ఇప్పుడు కల్తీ అయిపోతుంది. అయోడిన్ ఉన్నది వాడాలో లేనిది వాడాలో కూడా కన్ఫ్యూజనే. మన పెద్దలు కల్లుప్పు (గళ్ల ఉప్పు) వాడేవారు కాబట్టి వాళ్లకు నొప్పుల పరంగా ఇబ్బందులు వచ్చేవి కాదు.

ఇప్పుడు ఒళ్లు నొప్పులు వస్తున్నాయంటే వైద్యులు కూడా కొన్నిరకాల ఆయుర్వేద ఉప్పులను వాడాలని సూచిస్తున్నారు. పింక్ సాల్ట్, బ్లాక్ సాల్ట్ ఇలా రకరకాల ఉప్పులను తయారు చేస్తున్నారు. సాధారణ ఉప్పు కంటే నల్ల ఉప్పును ఆహారంలో తీసుకుంటే మంచిదని నిపుణులు కూడా సూచిస్తున్నారు.

ఇది ప్రత్యేకంగా విడిగా తీసుకోవాల్సిన పనిలేదు. సాధారణంగా కూరల్లో ఉప్పును ఎలా వేస్తామో దానికి బదులు నల్ల ఉప్పును వేస్తే చాలు. ఈ ఉప్పును వాడితే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. కడుపుబ్బరం, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలకు బాగా పనిచేస్తుంది.

కండరాల నొప్పులు, గుండెల్లో మంట, కాలి పిక్కలు పట్టేయడం వంటి సమస్యలను కూడా నల్ల ఉప్పు తగ్గిస్తుంది.


అధిక రక్తపోటు (హైబీపీ) ఉన్నవారికి నల్ల ఉప్పు మంచి ఔషధంలా పనిచేస్తుంది. దీనివల్ల రక్తం పలుచబడటంతో పాటు.. రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టకుండా కూడా ఉంటుంది. గుండెజబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుంది.

నల్ల ఉప్పును రోజూ తీసుకుని ఆహారంలో కలిపి తినడం వల్ల రక్తహీనత సమస్య తగ్గడంతో పాటుగా.. సైనస్, దగ్గు, జలుబు, ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి కూడా విముక్తి లభిస్తుంది. అంతేకాదు షుగర్ లెవల్స్ కూడా అదుపులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

pages.qxd 7/11/2024 10:23 PM Page 5



# వైసిపి మోసం చేసింది మాజీ ఎమ్మెల్యే సిద్ధారెడ్డి




వైసీపీ మోసం చేసిందంటూ కంటతడి పెట్టిన మాజీ ఎమ్మెల్యే

తనను వైసీపీ అధిష్ఠానం మోసం చేసిం దం టూ కదిరి మాజీ ఎమ్మెల్యే సిద్ధారెడ్డి కంటతడి పెట్టుకున్నారు. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు తెగించి పార్టీ కోసం పని చేస్తే సస్పెండ్ చేస్తారా? అని మండిపడ్డారు. తాను పార్టీకి ఎలాంటి మోసం చేయలేదని చెప్పిన ఆయన... తనకు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండానే, తన నుంచి వివరణ తీసుకోకుండానే సస్పెండ్ చేశారని అన్నారు. 2014లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన చాంద్ బాషా పార్టీ ఫిరాయించారని... అయినప్పటికీ పదేళ్లుగా తాను పార్టీని బలోపేతం చేశానని చెప్పారు. ఒక్కో ఇటుక పేర్చుతూ పార్టీని బలోపేతం చేశానని తెలిపారు. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం దారుణమని అన్నారు.

తాను ఎమ్మెల్యేగా ఉండగానే మరో వ్యక్తిని ఇన్చార్జ్‌గా తీసుకొచ్చి తనను అవమానించారని సిద్ధారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఫోన్ చేస్తే స్పందించొద్దని అధికారులను కట్టడి చేశారని మండిపడ్డారు. కొంతమంది డబ్బులు, పదవుల కోసం పార్టీని నాశనం చేశారని చెప్పారు. జగన్ తనకు నేరుగా చెప్పి ఉంటే... తానే తప్పుకునే వాడినని అన్నారు.

రేపటి నుంచి తన కొత్త రాజకీయం చూస్తారని సిద్ధారెడ్డి చెప్పారు. తాను ఏ పార్టీలో చేరాలనే విషయంపై తన సన్నిహితులతో చర్చించి, నిర్ణయం తీసుకుంటానని అన్నారు.

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కదిరి టికెట్ ను సిద్ధారెడ్డికి కాకుండా... మక్బూల్ అహ్మద్ కు ఇచ్చారు. మక్బూల్ పై టీడీపీ అభ్యర్థి కందికుంట ప్రసాద్ గెలుపొందారు. కాగా, ఆ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పని చేశారనే ఆరోపణలతో సిద్ధారెడ్డిని వైసీపీ నుంచి సస్పెండ్ చేశారు.

# బ్యాంకర్లు హాస్టళ్లను దత్తత తీసుకోవాలి




పార్వతీపురం, (విశాఖ సమాచారం ) : కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యక్రమం కింద కనీస సౌకర్యాలు కల్పించేందుకు హాస్టళ్లను దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా బ్యాంకర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో బ్యాంకులు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాల్సి ఉందన్నారు. కనీస ఖర్చుతో కనీస సౌకర్యాలు హాస్టళ్లలో కల్పించడం వలన పిల్లలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని ఆయన తెలిపారు. గ్రామీణ యువతకు కంప్యూటర్లు, ఎలక్ట్రీషియన్, ఏసీ మెకానిక్, ప్లంబింగ్ వంటి పలు విభాగాల్లో శిక్షణ ఇచ్చేందుకు శిక్షణా కేంద్రం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన సిద్ధం చేయాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అందుకోసం భూమిని మంజూరు చేయుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులకు రుణాలివ్వడంలో బ్యాంకర్లు పూర్తి సహకారం అందించాలని కోరారు. రైతులు తమ జీవనాధారమైన సాగు ద్వారా స్థిర ఆదాయాన్ని పొందేందుకు బ్యాంకర్లు సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. కౌలు రైతులకు కూడా రుణాలు మంజూరు చేయాలని ఆయన చెప్పారు. పీఎంజేడీవైలో ఎన్‌రోల్‌మెంట్‌ను జిల్లాలో వంద శాతం సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే %పీవీజీజీద్,్రామీద్% పథకాలను కూడా ప్రజల ప్రయోజనాల కోసం పెద్ద ఎత్తున చేపట్టాలని ఆయన అన్నారు.జిల్లాలో 104 బ్యాంకు శాఖలు, 1593 బిజినెస్ కరస్పాండెంట్లు ఉన్నాయని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జెఎల్ఎన్ మూర్తి తెలిపారు. రూ.3637.81 కోట్ల లే అవుట్‌తో వార్షిక క్రెడిట్ ప్లాన్‌ను ఆమోదించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ బీఐ లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ గిరిధర్ బెహరా, జిల్లా వ్యవసాయ అధికారి కె రాబర్ట్ పాల్, జిల్లా పరిశ్రమల అధికారి ఎం వి కరుణాకర్, జిల్లా సాంఘిక సంక్షేమం మరియు సాధికారత అధికారి గయాజుద్దీన్, బి సి కార్పొరేషన్ ఇడి ఆర్ గడ్డెమ్మ, సంబంధిత బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణకు అవగాహన ఆవశ్యకం




పార్వతీపురం, జూలై 11(విశాఖ సమాచారం ) : జనాభా నియంత్రణకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ దిశగా వైద్య ఆరోగ్య అధికారులు కృషి చేయాలని ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్ అన్నారు. గురువారం స్థానిక గిరిమిత్ర సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఐ టి డి ఎ కార్యాలయం వరకు చిన్న కుటుంబం చింతలేని కుటుంబం, ఇద్దరు పిల్లలు ఇంటికి ముద్దు అనే నినాదాలతో పట్టణంలో చైతన్య ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మన దేశం ఒకటని అన్నారు. విపరీత జనాభా పెరుగుదల వలన సహజ వనరులు అంతరించి అనర్థాలకు దారితీస్తుందన్నారు. సుస్థిర అభివృద్ధి, కుటుంబ నియంత్రణ, పేదరికం కోసం సాధారణ ప్రజలకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. మాతృ, శిశు శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ, బిడ్డ బిడ్డకు మధ్య అంతరం ఉండేటట్లు అవగాహన కల్పించే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, ఉద్యోగాల నైపుణ్యం కోసం జనాభా నియంత్రణ అత్యవసరమని దీని ప్రభావం ఆర్థికాభివృద్ధి పై స్పష్టంగా పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.అనంతరం కుటుంబ నియంత్రణకు కృషి చేసిన వైద్య సిబ్బంది కి ప్రథమ, ద్వితీయ అవార్డులను ప్రదానం చేసారు.

**ఉత్తమ అవార్డులు పొందిన వారు.**

స్త్రీ వైద్య నిపుణులు డా,నాగ శివ జ్యోతి, ఏరియా ఆసుపత్రి, పాలకొండ (ప్రథమ) డా, వి.మీనాక్షి, ఏరియా ఆసుపత్రి, సాలూరు (ద్వితీయ)ఉత్తమ వేసెక్టమి సర్జన్. డా. డి. శివ కుమార్, డా.వై.విజయ్ మోహన్.ఉత్తమ కౌన్సిలర్లు.ఏ.తులసి, జి. రీనా.ఉత్తమ ఏ ఎన్ ఎం లు,కె.పార్వతీ, పిహెచ్ సి, తోనాం.పుష్పాలత, పిహెచ్ సి, రేగిడి.వేసక్టమి చేయించుకున్న జంటకు, కుటుంబ నియంత్రణ సాధనాలు అమర్చిన వారికి, కుటుంబ నియంత్రణ ఇంజెక్షన్ వేసుకున్నవారికి రూ.5వేల చొప్పున పారితోషకాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా, వాగ్దేవి, ఇన్చార్జి డిఎంహెచ్ఓ డాక్టర్ డి. శివకుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా,ఎమ్.నారాయణ, జిల్లా మలేరియా అధికారి డా, జగన్మోహన్, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా, వినోద్, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాస రావు, ఎన్ జిజి ఓ సంఘ అధ్యక్షులు జి.ఎస్.కిషోర్, అంగన్వాడీ కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ను సందర్శించిన అగ్రికల్చర్ ఫిషరీస్ సెక్రటరీ



విశాఖపట్నం, విశాఖసమాచారం:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టికల్చర్ హార్టికల్చర్ అగ్రికల్చర్ ఫిషరీస్ సెక్రటరీ A.బాబు IAS విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ను సందర్శించారు. స్వాగతం పలికిన ఏపి మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ మరియు బోటు యజమానులు.

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఉత్తరాంధ్ర పర్యటన సందర్భంగా పలు ప్రధాన ప్రాజెక్టులు కు సంబంధించి సమీక్ష జరుగునున్న పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి 170 కోట్ల రూపాయలతో వ్యయం తో జరుగుతున్న విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునికరణ పనులను రాష్ట్ర సెక్రెటరీ ఏ బాబు ఐఎఎస్ స్వయంగా పర్యవేక్షించారు. 2025 డిసెంబర్ నాటికి ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ పనులు పూర్తి కావటానికి సమయం పడుతుందని పోర్టు అధికారులు తెరవడంతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు అభివృద్ధి పనులు అన్ని త్వరితగతిన అయ్యేవిధంగా చర్యలు తీసుకోమని తెలిపిన నేపథ్యంలో ఆధునీకరణ నాలుగు నుంచి ఐదు నెలల ముందరగానే అభివృద్ధి పనులు ఫిషింగ్ హార్బర్ లో పూర్తి చేయాలని ప్రభుత్వ కార్యదర్శి పోర్ట్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ పలు సమస్యలను ప్రభుత్వ సెక్రటరీ బాబు గారి దృష్టికి తీసుకుని వెళ్ళటం వెళ్లి సమస్యలను వినతిపత్రం ద్వారా తెలియజేయడం జరిగింది. వీటిలో ప్రధానంగా ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటి డీజిల్ సబ్సిడీ బకాయిలను విడుదల చేయాలని విశాఖపట్నం కు సంబంధించి 2,78,00,000/- రెండు కోట్ల 78 లక్షల రూపాయలు బకాయిలు ప్రభుత్వం దగ్గర రావాల్సి ఉందని వాటిని విడుదల చేయాలని కోరడం జరిగింది. దీనికి సమాధానం గా ప్రభుత్వ కార్యదర్శి నిన్న మత్స్యశాఖ సమావేశంలో డీజిల్ సబ్సిడీ బకాయిలను విడుదల చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని త్వరలోనే బోటు యజమానులకు సబ్సిడీ బకాయిలు విడుదల చేయటం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా పూడిమడక వద్ద ప్రమాదవశాత్తు పూర్తిగా అగ్నికి కాలిపోయినటువంటి ఫిషింగ్ బోటు ఎం ఎం 7 నెంబర్ గల ఫిషింగ్ బోటు పూర్తిగా కాలిపోయి బోటు యజమాని నష్టపోయిన పరిస్థితులలో మత్స్యశాఖ నష్టం పై నివేదిక తయారు చేసి ఆస్తి నష్టం 20 లక్షల 59 వేల రూపాయలు బాధిత మత్స్యకార బోటు యజమానికి అందజేయాలని కోరడం జరిగింది. ప్రస్తుతం డీజిల్ రేట్లు 100 రూపాయలు దాటి ఉన్నటువంటి పరిస్థితుల్లో యజమానులు సముద్రంలోకి వేటకు పంపించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితులలో డీజిల్ సబ్సిడీను 9 రూపాయల నుంచి 20 రూపాయలకు పెంచాలని కోరడం జరిగింది. సబ్సిడీ పెంచకపోవడం వల్ల ప్రత్యామ్నాయ ఇందనాలపై ఆధారపడి వలసిన పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీని పెంచవలసిన ఆవశ్యకతను ప్రభుత్వ కార్యదర్శి కి వివరించడం జరిగింది. విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ లో ఉన్నటువంటి 1000 మెకానిజెడ్, మోటర్ ఫిషింగ్ బోట్లకు ట్రాన్స్ ఫౌండర్స్ నెల రోజుల్లో అమర్చడం జరుగుతుందని, ఒక్కొక్క ట్రాన్స్ ఫౌండర్స్ ఖరీదు 40 వేల రూపాయలు ఉంటుందని దీనిని రాష్ట్ర ప్రభుత్వం బోటు యజమానులకు అందజేస్తుందని ఇస్రో శాటిలైట్ సహకారంతో పనిచేసే ఈ ట్రాన్స్పొండర్స్ వలన సాటిలైట్ సిగ్నల్స్ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని మత్స్యకారులకు అందజేయడం, ప్రమాదాలు సమయంలో అప్రమత్తం చేయటానికి, ఏ ఫిషింగ్ బోటు ఏ ప్రాంతంలో ఉందో తెలుసుకోవడానికి ఎక్కడ మత్స్య సంపద ఎక్కువగా దొరుకుతుందో తెలుసుకోవటానికి, ఈ పరికరం ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వ సెక్రటరీ ఏ బాబు తెలియజేశారు. గత ప్రభుత్వం 68 రూపాయలు డీజిల్ రేటు ఉన్నప్పుడు %=ం%9/-తొమ్మిది రూపాయలు సబ్సిడీగా అందించగా ప్రస్తుతం వంద రూపాయలు దాటినా సబ్సిడీ పెంచకపోవడం వల్ల బోటు యజమానులు ఇబ్బందులు పడుతున్నారని, కావున సబ్సిడీలు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి దృష్టికి ఈ సమస్యను తీసుకొని వెళ్లి డీజిల్ పై సబ్సిడీను 20 రూపాయల వరకు పెంచాలని కోరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సెక్రటరీ ఏ బాబు పోర్టు అధికారులకు, జీవీఎంసీ అధికారులకు ఫిషింగ్ హార్బర్ లో మంచినీరు త్రాగటానికి అన్ని చోట్ల ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అపరిశుభ్ర వాతావరణం లేకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య సిబ్బందితో పరిశుభ్ర వాతావరణం హార్బర్ లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధానంగా చేపల వేలం ప్రాంతం తక్షణమే నిర్మాణం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ ప్రమాదాలలో తుఫానుల వల్ల ప్రమాదానికి గురై ఆస్తి నష్టం సంభవించినటువంటి సుమారు 14 మంది బోటు యజమానులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్యదర్శి బాబు గారిని కోరడం జరిగింది. నెలరోజులు లోగా మునిగిపోయిన వెసెల్స్ ను బయటకు తీయాలని పోర్ట్ అధికారులను ఆదేశించడం జరిగింది,

ఫిషింగ్ హార్బర్ లో లైటింగ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సెక్రటరీ గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ (మెరైన్) వెంకటేశ్వరరావు గారు విశాఖ మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ విజయకృష్ణ, ఏడి విజయ, ఎఫ్ డి ఓ ఆశాజ్యోతి, విశాఖ పోర్టు అథారిటీ సెక్రటరీ, విశాఖ పోర్ట్ అథారిటీ చీఫ్ ఇంజనీర్ హరికృష్ణ, సూపరిండెంట్ ఇంజనీర్ వికాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అరుణ్, డాల్ఫిన్ బోర్డు అసోసియేషన్ ప్రెసిడెంట్ చింతపల్లి వీర్రాజు, కార్యదర్శి వలిశెట్టి చిన్న, ఉపాధ్యక్షుడు ధోని నాగరాజు, ఏపీ మేకనైజ్డ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దూడపోలయ్య, బోట్ యజమానులు తోట నూకరాజు, గనగల పోతయ్య, ఉప్పు శ్రీను, అంబు, వలల బంగారి తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి




**ఈ నెల16 తేదీ నుంచి వచ్చే నెల 2 వరకు పారిశుధ్ధ్య వారోత్సవాలు.**

**రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి.**

పార్వతీపురం,సాలూరు,(విశాఖ సమాచారం) : వర్షాకాల సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా గ్రామాల్లో ముమ్మరంగా పారిశుధ్ధ్య పనులు నిర్వహించాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి పిలుపునిచ్చారు. గురువారం సాలూరు లోని క్యాంప్ కార్యాలయంలో పారిశుధ్ధ్య వారోత్సవాల గోడ పత్రికలను, కర పత్రాలను మంత్రి విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 16 వ తేదీ నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు నిర్వహించనున్న పారిశుధ్ధ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్ధ్య పనులను మెరుగు పరచడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేశారు. గ్రామాలు, ఇంటి పరిసరాల పరిశుభ్రత పాటించడం వలన మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాల భారిన పడకుండా అరికట్టవచ్చని అన్నారు. పారిశుధ్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువల్లో పూడిక తీత పనులు జరిపించి నీరు సాఫీగా పారేవిధంగా ఉండాలన్నారు. లార్వా అభివృద్ధి చెందకుండా క్లోరినేషన్ పిచికారి పనులు చేయించాలని, దోమలు నివారణకు డ్రై డే పాటించాలని సూచించారు. ప్రజలకు చేతులు పరిశుభ్రత, ఇంటి పరిసరాల శుభ్రత పాటించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. స్వచ్ఛ గ్రామాలతోనే ఆరోగ్యకర వాతావరణం సాధ్యమని పేర్కొన్నారు. విష జ్వరాలు, అంటువ్యాధుల భారిన పడకుండా నీటిని బాగా కాచి చల్లార్చి వడబోసిన నీటిని తాగటం, చేతులను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవడం వంటి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మంత్రి వెల్లడించారు. పారిశుధ్య కార్యక్రమాలను వాడవాడలా పెద్ద ఎత్తున చేపట్టి ప్రజా ఆరోగ్యానికి దోహదం చేయాలని కోరారు. ప్రజలు ఇందులో భాగస్వామ్యం వహించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, ఈ ఓ పి అర్ డి బి.వి.ఎస్.ప్రసాద్,డి. అర్.పి. గణపతి, పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



డాబా గార్డెన్స్ (విశాఖ పట్నం, విశాఖ సమాచారం: అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో Medicover హాస్పిటల్ సౌజన్యం తో Dabagar nence లో ఉన్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ప్రజా ఆరోగ్య వేదిక మెడికల్ క్యాంప్ జరిగింది.

ఈ కార్యక్రమానికి ప్రముఖ స్త్రీల వ్యాధి నిపుణులు Dr.Y.Lనరసింగరావు ఈ క్యాంప్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, Covid వచ్చిన తరువాత ముఖ్యంగా హృదయ సంబంధ వ్యాధులు BP, షుగర్ కేన్సర్ వంటి వ్యాధులు ప్రబలుతున్నాయి

ఐతే ప్రారంభ దశలో గుర్తింస్తే చికిత్స ఉందని ముదిరిన తరువాత ట్రీట్ చేయటం కష్ట అవుతుంది ప్రారంభ దశలో రోగానికి గుర్తించడానికి ఈ పరీక్షలు ఉపయోగ పడుతుందని అన్నారు.

PAV నాయకులు T.కామేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే కాలంలో ఈ రకమైన వ్యాధులు పెరుగుతూ వస్తోన్నాయి అని వీటిని గుర్తించి చికిత్స తీసుకుంటే మరణాలు అరికట్టా వచ్చు అని చెప్పారు.

ఈ BP షుగర్ ECG Papsmeer అనేక పరీక్షలు నిర్వహించారు.

వారితో పాటు హాస్పిటల్ డాక్టర్ లు మెడికల్ రెప్ మహిళ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో రోగులు విచ్చేశారు.

pages.qxd 7/11/2024 10:23 PM Page 7



# శశిమథనం

ఈ మధ్య కాలంలో ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ పై థ్రిల్లర్ కథల జోరు నడుస్తోంది. సస్పెన్స్ థ్రిల్లర్ .. క్రైమ్ థ్రిల్లర్ .. హారర్ థ్రిల్లర్ కంటెంట్ తో కూడిన వెబ్ సిరీస్ లకు ఒక రేంజ్ లో క్రేజ్ ఉంది. ఈ నేపథ్యంలో రొమాంటిక్ కామెడీ జోనర్లో రూపొందిన వెబ్ సిరీస్ గా 'శశిమథనం' ఈ రోజున ట్రాక్ పైకి వచ్చింది. సోనియా సింగ్ - పవన్ సిద్ధూ జంటగా నటించిన ఈ సిరీస్ కీ, వినోద్ గాలి దర్శకత్వం వహించాడు. 6 ఎపిసోడ్స్ గా స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్ ఎలా ఉందనేది ఇప్పుడు చూద్దాం.

మదన్ (పవన్ సిద్ధూ) వరంగల్ లో తన అన్నయ్య - వదినలతో కలిసి ఉంటాడు. అతని అన్నయ్య ట్రాఫిక్ పోలీస్ గా పనిచేస్తూ ఉంటాడు. మదన్ ఏమీ చేయకపోయినా, అతని పట్ల గల ప్రేమతో ఏమీ అనకుండా సర్దుకుపోతుంటాడు. మదన్ హైదరాబాద్ కి చెందిన శశి (సోనియా సింగ్)తో ప్రేమలో ఉంటాడు. శశి తండ్రి అడ్వకేట్ గా వర్క్ చేస్తూ ఉంటాడు. ఆయనతో పాటు తల్లి .. తమ్ముడు .. తాత .. ఇదీ ఆమె కుటుంబం. ఒక రోజున వాళ్లంతా బంధువుల ఇంట్లో పెళ్లికి పది రోజుల ముందుగానే బయల్దేరతారు.

మదన్ పేకాట కారణంగా భాస్కర్ అనే ఒక రౌడీకి 5 లక్షల అప్పు పడతాడు. అతనికి ఆ డబ్బు చెల్లించలేక కొన్ని రోజులపాటు ఎక్కడైనా దాక్కుందామని అనుకుంటాడు. అదే సమయంలో అతనికి శశి కాల్ చేసి పెళ్లికి వెళుతున్నట్టుగా చెబుతుంది. తన కోసం ఆమెను ఇంటిపట్టునే ఉండమని మదన్ బ్రతిమాలుతాడు. ఆమె కుటుంబ సభ్యులంతా పెళ్లికి వెళ్లగానే ఆ ఇంట్లో అడుగుపెడతాడు. అయితే శశి ఫ్యామిలీవాళ్లు వెళుతున్న పెళ్లి కేన్సిల్ కావడంతో, వాళ్లంతా మార్గమధ్యంలోనే వెనుదిరిగి వస్తారు. శశి కుటుంబ సభ్యుల కంటపడకుండా బయటికి వెళ్లే మార్గం లేకపోవడంతో, ఆమె రూమ్ లో మదన్ దాక్కుంటాడు. తన కుటుంబ సభ్యులకు తెలియకుండా అతనిని దాచడానికి శశి నానా తంటాలు పడుతూ ఉంటుంది. అదే సమయంలో శశికి ఆమె మేనత్త రంగమ్మ (రూపాలక్ష్మి) ఒక సంబంధం తీసుకుని వస్తుంది. ఆమె పోలీస్ ఆఫీసర్ కావడం వలన, ఎక్కడ తనని పసిగడుతుందోనని శశి ఆందోళన చెందుతూ ఉంటుంది. శశి అనుకున్నట్టుగానే ఆమె ప్రవర్తనలో వచ్చిన మార్పును మేనత్త పసిగడుతుంది. అప్పటి నుంచి ఆమె శశిని మరింతగా గమనించడం మొదలుపెడుతుంది. ఆమె చూసిన సంబంధం వాళ్లు పెళ్లి చూపులకు శశి ఇంటికి వస్తారు. అదే సమయంలో శశి రూమ్ లోనే రంగమ్మ కంటపడతాడు మదన్. అప్పుడు ఆమె ఏం చేస్తుంది? శశికి ఎలాంటి పరిస్థితి ఎదురవుతుంది? మదన్ జీవితం ఎలాంటి మలుపు తిరుగుతుంది? అనేది కథ.

తాను ప్రేమించిన అబ్బాయిని ఒక అమ్మాయి తన పేరెంట్స్ కి తెలియకుండా ఇంట్లో దాచడం అనే సీన్స్ ను చాలా కథల్లో చూశాం. అయితే ఈ కథ మొత్తం అదే అంశంపై ఆధారపడి నడుస్తుంది. కథలో చాలా వరకూ ఒకే ఇంట్లో .. నాలుగు గోడల మధ్య జరుగుతుంది. అయినా ఎక్కడా బోర్ కొట్టకుండా నడిపించడంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడు. ఫస్టు ఎపిసోడ్ లో కథ ట్రాక్ ఎక్కేవరకూ కాస్త డల్ గా అనిపిస్తుంది. ఇక అప్పటి నుంచి చివరివరకూ చాలా ఇంట్రెస్టింగ్ గా కొనసాగుతుంది. ఎక్కడా సాగతీత సన్నివేశాలు కనిపించవు.

మొత్తం 6 ఎపిసోడ్స్ లో, 3వ ఎపిసోడ్ మరింత ఫన్ ను పంచిపెడుతుంది. ఈ ఎపిసోడ్ హైలైట్ గా అనిపిస్తుంది. రొమాంటిక్ కామెడీ అయినప్పటికీ, నెక్స్ట్ ఏం జరుగుతుందా అనే ఒక ఉత్కంఠ ప్రేక్షకులలో ఉంటుంది.



ప్రధానమైన పాత్రలను పోషించిన వాళ్లంతా చాలా సహజంగా కథను కనెక్ట్ చేశారు. సోనియా - పవన్ జోడీ చాలా క్యూట్ గా అనిపిస్తుంది. స్క్రీన్ ప్లే .. పాత్రలను డిజైన్ చేసే విషయంలోనూ దర్శకుడు మంచి మార్కు లు కొట్టేశాడనే చెప్పాలి. రేహాన్ షేక్ ఫొటోగ్రఫీ బాగుంది. సింజిత్ నేపథ్య సంగీతం ఈ సిరీస్ కి చాలా హెల్ప్ అయింది. అనిల్ కుమార్ ఎడిటింగ్ వర్క్ పెర్ఫెక్ట్ గా అనిపిస్తుంది. ఇది రొమాంటిక్ కామెడీ అయి నప్పటికీ, ఎక్కడా అభ్యంతర కరమైన సన్నివేశాలు కనిపించవు ఆ తరహా డైలాగులు వినిపిం చవు. ఫీల్ తో కూడిన లవ్ .. ఎమోషన్స్ తో సాగే ఈ సిరీస్, యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా కనెక్ట్ అవుతుంది.

# హిట్ లిస్ట్




తమిళంలో ఈ ఏడాది విడుదలైన యాక్షన్ థ్రిల్లర్ సినిమాలలోఒకటి. శరత్ కుమార్ .. విజయ్ కనిష్క .. గౌతమ్ మీనన్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా, సూర్య కథిర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, చెన్నై లో విజయ్ (విజయ్ కనిష్క) ఒక సంస్థలో పనిచేస్తూ ఉంటాడు. తండ్రి లేకపోవడంతో తల్లి - చెల్లి బాధ్యత అతనిపైనే ఉంటుంది. విజయ్ చాలా సాఫ్ట్ .. జీవహింసను ఏ మాత్రం తట్టుకోలేని స్వభావం తనది. ఒకనొక సందర్భంలో అతనికి ఏసీపీ (శరత్ కుమార్)తో పరిచయం అవుతుంది. ఇద్దరి మధ్య సాన్నిహిత్యం కూడా పెరుగుతుంది.

ఒక రోజున తన తల్లినీ .. చెల్లిని ఎవరో కిడ్నాప్ చేశారనీ, వాళ్లను కాపాడమని ఏసీపీని విజయ్ కోరతాడు. కిడ్నాపర్ పంపిన వీడియోను ఏసీపీకి చూపిస్తాడు. ఆ కిడ్నాపర్ మాస్క్ ధరించి ఉంటాడు. దాంతో ఆ కిడ్నాపర్ ను ఎలా పట్టుకోవాలనే విషయంపై ఏసీపీ వ్యూహ రచన చేయడం మొదలెడతాడు. విజయ్ ఎక్కడికి వెళ్లినా తెలియడం కోసం అతనికి ఒక బటన్ కెమెరా ఇస్తాడు. అలాగే అతని బైక్ కి జీపీఎస్ సెట్ చేయిస్తాడు.

కిడ్నాపర్ ఫోన్ లో సూచనలు చేస్తూ ఉంటే, దాని ప్రకారం విజయ్ చేస్తూ వెళుతుంటాడు. అతని ఆదేశాల ప్రకారం పరిగెత్తలేక, తన ఫ్యామిలీని ఎందుకు ఇలా హింసిస్తున్నావని మాస్క్ మేన్ ను అడుగుతాడు. కర్మ ఫలితాన్ని అనుభవించక తప్పదని అతను సమాధానమిస్తాడు. అతను ఎవరో ఎందుకు ఇలా తమను నానా అవస్థలు పెడుతున్నాడో విజయ్ కి అర్థం కాదు. దాంతో అతను అయోమయంలో పడిపోతాడు.

కిడ్నాపర్ చెబుతున్న ప్రకారం కాళీ ( గరుడ రామచంద్ర) స్థావరానికి విజయ్ వెళతాడు. కాళీ ఆ సిటీలో పెద్ద గ్యాంగ్ లీడర్. 36 హత్య కేసులు అతనిపై ఉంటాయి. రాజకీయనాయకులు .. పోలీస్ అధికారులు అతనిపేరు వింటే భయపడుతూ ఉంటారు. విజయ్ సమక్షంలోనే మాస్క్ మేన్ నుంచి కాళీకి వీడియో కాల్ వస్తుంది. తన తమ్ముడిని అతను కిడ్నాప్ చేయడం చూసి కాళీ షాక్ అవుతాడు.

విజయ్ - కాళీ ఇద్దరూ కొట్టుకోవాలనీ, ఎవరు బ్రతికుంటే వాళ్ల మనుషులను వదిలేస్తానని మాస్క్ మేన్ చెబుతాడు. తమ వాళ్లను రక్షించుకోవడం కోసం ఇద్దరూ ఒకరి నొకరు చంపుకోవడానికి సిద్ధపడతారు. ఒక వైపున 36 హత్యలు చేసిన హంతకుడు. మరో వైపున జీవహింస మహాపాపమనే విజయ్. ఇద్దరూ కూడా తమని తాము రక్షించుకుంటూ, తమ వాళ్లను కాపాడుకోవడానికి రంగంలోకి దిగుతారు.

మాస్క్ మేన్ ఎవరు? ఎందుకు అతను విజయ్ తల్లినీ చెల్లిని కిడ్నాప్ చేస్తాడు? విజయ్ ను అతను ఎందుకు టార్గెట్ చేస్తాడు? ప్రమాదకరమైన కాళీ పైకి విజయ్ ను ఉసిగొల్పడంలో ఉద్దేశం ఏమిటి?

కాళీతో పెట్టుకోవడం వలన, విజయ్ కి ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయి? తన తల్లినీ చెల్లిని విజయ్ రక్షించుకోగలుగుతాడా? అనేది మిగతా కథ.

దేవరాజ్ అందించిన కథ ఇది. చాలా సాధారణంగా మొదలయ్యే ఈ కథ, ఆ తరువాత వేగాన్ని పుంజుకుంటుంది. అక్కడి నుంచి చకచకా సన్నివేశాలు మారిపోతుంటాయి. కిడ్నాపర్ హీరోను పరుగులు తీయించడం .. హీరో వెనుక పోలీస్ డిపార్టు మెంటు పరుగులు పెట్టడంతో కథ ఉత్కంఠభరితంగా ముందు కు వెళుతూ ఉంటుంది. తాను హీరోను ఎందుకు టార్గెట్ చేసింది, ప్రీ క్లైమాక్స్ లో కిడ్నాపర్ చెబుతాడు. అప్పటివరకూ కథ చాలా ఇంట్రెస్టింగ్ గా నడుస్తుంది.

ఎప్పుడైతే కిడ్నాపర్ వైపు నుంచి ఫ్లాష్ బ్యాక్ ఓపెన్ చేస్తారో, అక్కడి నుంచి కథలోని పట్టు సడలిపోవడం మొదలవుతుంది. ఎందుకంటే ఈ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ అంతా కరోనా కాలంతో ముడిపడి ఉంటుంది. కరోనా పేషంట్లు .. హాస్పిటళ్లు .. ఆక్సిజన్ సిలెండర్లు .. మరణాలు .. ఇలా ఒక గగ్గోలు వాతావరణం ఉంటుంది. నిజానికి కరోనా సమయాన్ని తెరపై చూడటానికి ఆడియన్స్ ఇష్టపడటం లేదు. అది ఒక ఆందోళన కలిగించే అంశంగా మారిపోయింది. ఇక కరోనా ఎపిసోడ్ మొదలవగానే, విషయం ఏమిటనేది కొంత వరకూ ఆడియన్స్ కి అర్థమవు తుంది కూడా. చివర్లో ట్విస్ట్ ఉంటుంది .. అయితే అది ఆడియన్స్ గెస్ చేయలేని విధంగా ఉంటుంది. కానీ ఆ ఆశ్చర్యం ఎక్కువసేపు ఉండదు. ఇది సాధ్యమేనా? అనే ఒక ప్రశ్న తప్పకుండా తలెత్తుతుంది. కరోనా ఫ్లాష్ బ్యాక్ .. క్లైమాక్స్ ఈ రెండు అంశాలపై ఇంకాస్త బెటర్ గా ఆలోచించి ఉంటే, ఈ సినిమా మరిన్ని మార్కులు కొట్టేసేది.పోలీస్ ఆఫీసర్ గా శరత్ కుమార్ నటన గురించి ప్రత్యే కంగా చెప్పుకోవలసిన పనిలేదు. అయితే ఆయన పాత్రను మరింత పవర్ఫు ల్ గా డిజైన్ చేసి ఉండాలనిపిస్తుంది.




# గేమ్ ఛేంజర్'పై శంకర్ కామెంట్స్



రామ్ చరణ్ హీరోగా దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్' ఈ సినిమా గురించి డైరెక్టర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన మరో చిత్రం 'భారతీయుడు 2' ప్రచారంలో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు.

"నేను తెరకెక్కించిన తమిళ చిత్రాలకు తెలుగులోనూ మంచి ఆదరణ దక్కింది. అందుకే నేరుగా తెలుగులోనే ఓ సినిమా తీయాలని ఎప్పుడూ అనుకుంటూ ఉండేవాణ్ని. ఆమేరకు చేసిన కొన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఎట్టకేలకు 'గేమ్ ఛేంజర్'తో నా కల నెరవేరుతోంది. కార్తీక్ సుబ్బరాజు కథతో దీన్ని రూపొందిస్తున్నా. ఇది పూర్తిస్థాయి యాక్షన్ చిత్రం. నా నుంచి ఇలాంటి మాస్ సినిమా వచ్చి చాలా కాలమైంది" అని పేర్కొన్నారు. సంబంధిత విజువల్స్‌ను రామ్‌చరణ్ ఫ్యాన్స్ నెట్టింట పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తంచేస్తున్నారు. 'గేమ్ ఛేంజర్' మాస్ ఫిల్మ్ అంటూ ఫైర్ ఎమోజీలు జత చేస్తున్నారు. ఈ సినిమాలో చరణ్ ద్విపాత్రాభినయం చేశారని సమాచారం. కియారా అడ్వాణి హీరోయిన్. అంజలి, శ్రీకాంత్, ఎస్‌జే సూర్య, నవీన్‌చంద్ర కీలక పాత్రలు పోషించారు. హీరో పాత్రకు సంబంధించిన చిత్రీకరణ ఇటీవల పూర్తయింది. దాదాపు 10 రోజుల షూటింగ్ మిగిలిఉందని శంకర్ ఇటీవల ప్రెస్‌మీట్‌లో చెప్పారు. ఫైనల్ ఎడిటింగ్ అయ్యాక రిలీజ్ డేట్ ప్రకటిస్తామని తెలిపారు.

# కింగ్ నాగార్జున చేతుల మీదుగా 'బహిష్కరణ' ట్రైలర్ విడుదల



అనేక చిత్రాల్లో హీరోయిన్‌గానూ, విలక్షణ పాత్రల్లోనూ మెప్పించిన నటి అంజలి. తాజాగా ఆమె ప్రధాన పాత్రలో ZEE 5, పిక్సల్ పిక్చర్స్ ఇండియా బ్యానర్స్‌పై రూపొందుతోన్న వెబ్ సిరీస్ 'బహిష్కరణ'. దర్శకుడు ముఖేష్ ప్రజాపతి ఈ సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు. విలేజ్ రివెంజ్ డ్రామా జానర్‌లో రూపొందుతోన్న ఈ సిరీస్‌లో 6 ఎపిసోడ్స్ ఉంటాయి. ఈ వెబ్ సిరీస్ జులై 19 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది.

తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను టాలీవుడ్ కింగ్ నాగార్జున విడుదల చేశారు. వెబ్ సిరీస్ బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. 'బహిష్కరణ' ట్రైలర్ రిలీజ్ చేయడం థ్రిల్లింగ్ గా అనిపించిందని వెల్లడించారు. బిగ్ బాస్ రియాలిటీ షో సమయంలోనే ముఖేశ్ ప్రజాపతి పనితీరు తనను ఆకట్టుకుందని, ఈ వెబ్ సిరీస్ తో ఇంకా ఆకట్టుకున్నాడని నాగ్ తెలిపారు. అంజలి ఇందులో మంచి అభినయం కనబర్చిందని, పుష్ప క్యారెక్టర్ కు జీవం పోసిందని కొనియాడారు.

ట్రైలర్‌ను గమనిస్తే.. "మంచోడు చేసే తప్పేంటో తెలుసా... చెడ్డోడి చరిత్ర గురించి తెలుసుకోవటం" అనే డైలాగ్‌తో ప్రారంభమైంది. ఓ వైపు పచ్చటి పల్లెటూరు, అక్కడ అంజలి, శ్రీతేజ్, అనన్య నాగళ్ల పాత్రల మధ్య సన్నివేశాలను అందంగా చూపిస్తూనే, పల్లెటూరులో ఊరి పెద్ద, అతని మనుషులు చేసే దురాగతాలను చూపించారు.

అలాంటి పల్లెటూర్లోకి పుష్ప అనే అమ్మాయి వస్తుంది. ఆమె వచ్చిన తర్వాత అక్కడి పరిస్థితులు మారుతాయి. ఇంతకీ పుష్ప అక్కడికెందుకు వచ్చింది... ఊరి పెద్దతో ఆమెకున్న రిలేషన్ ఏంటి? అమ్మాయిలను ఆటవస్తువులుగా చూసింది ఎవరు? ఇలాంటి ఎన్నెన్నో ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలంటే 'బహిష్కరణ' వెబ్ సిరీస్ చూడాల్సిందే. పుష్ప పాత్రలో అంజలి, ఊరిపెద్ద పాత్రలో రవీంద్రన్ విజయ్, యువ జంటగా శ్రీతేజ్, అనన్య నాగళ్ల నటించారు.

pages.qxd 7/11/2024 10:23 PM Page 8



# స్వామివారికి నిత్యం సేవ చేసే రాజ్యం వచ్చింది:బండి సంజయ్



తిరుమల: శ్రీవారి ఆస్తులకు పంగనామాలు పెట్టిన నయవంచకులు పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు స్వామివారికి నిత్యం సేవ చేసే రాజ్యం వచ్చిందని చెప్పారు. గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. " ఏపీలో గత వైకాపా ప్రభుత్వ పాలకులు వీరప్పన్ వారసులు. ఎర్రచందనం పేరుతో జాతీయ సంపదను దోచుకున్నారు. ఆ డబ్బుతో రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకున్నారు. ఎర్రచందనం దొంగలను వదిలిపెట్టేదే లేదు. గత అరాచక ప్రభుత్వంలో స్వామివారి నిధులను పక్కదారి పట్టించి తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. శేషాచలం కొండల్లో ఎర్రచందనం దోపిడీపై నివేదిక కోరతాం. దాని ఆధారంగా జాతీయ సంపదను దోచుకున్న వారిపై చర్యలు తీసుకుంటాం.ఎర్రచందనం అక్రమ రవాణాపై గతంలోనే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, తిరుపతి భాజపా నాయకులు అనేక పోరాటాలు చేశారు. కొండ మీద అరాచక పాలన ముగిసింది. ఇన్నాళ్లు భక్తులు ఎదుర్కొన్న సమస్యలు తొలగి పరిస్థితులు చక్కబడ్డాయి. స్వామివారి ఆస్తుల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటాం. నరేంద్ర మోదీ దేశాన్ని విశ్వగురువుగా చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆయన సారథ్యంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతోంది" అని బండి సంజయ్ అన్నారు.



అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజవర్గం యస్ రాయవరం మండలం దార్లపూడి గ్రామం సమీపంలో పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ (పోలవరం ఎడమకాలువ) ను పరిశీలించడానికి వచ్చినఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ని దార్లపూడి గ్రామం జిల్లా పరిషత్ స్కూల్ హెలిప్యాడ్ దగ్గర మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం ఇచ్చి కలిసిన మాజీ శాసన మండల సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు. (అనకాపల్లి విశాఖ సమాచారం).

# కొత్త చట్టాలపై అవగాహన



విజయనగరం, విశాఖసమాచారం:ఈ రోజు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం లో కొత్త చట్టాలపై విజయనగరం మరియు పార్వతీపురం మన్యం జిల్లాలలోని పోలీస్ అధికారులు, మోటార్ వాహన అధికారులు మరియు సచివాలయం లోని మహిళా సంరక్షణ పోలీస్ లకు న్యాయ అవగాహన సదస్సులో గౌ శ్రీ బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు ఛైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం వారు పాల్గొని ప్రసంగించిరి, డ్రైవర్ మరియు పిలియన్ రైడర్ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పిరి మోటార్ వెహికల్ యాక్ట్ స్ట్రిక్ట్ గా ఇంప్లీమెంట్ చేయాలనీ ట్రాఫిక్ మరియు ఇతర పోలీస్ సిబ్బందికి చెప్పారు, మోడీఫైడ్ చట్టాలపై బాగా అవగాహనా చెందాలని పోలీస్ వాళ్ళకి చెప్పారు భారత న్యాయ వ్యవస్థ లో వచ్చిన కొత్త చట్టలైన భారతీయ

(1)న్యాయ సంహిత,(2)భారతీయ న్యాయ సురక్ష సంహిత (3)భారతీయ సాక్ష్య అధినియం

మొదలగు చట్టాలను వివరించిరి మరియు మోటార్ వాహన చట్టాముల గురించి, వివరిస్తూ డ్రైవర్ మరియు పిల్లియన్ డ్రైవర్ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మోటార్ వాహన చట్టం స్ట్రిక్ట్ గా ఇంప్లీమెంట్ చేయాలనీ మోడీఫైడ్ చట్టాలగురించి పోలీస్ లకు వివరించిరి రహదారులలో వాహన దారుల భద్రత కొరకు వాహన దారుడు హెల్మెట్ ధారణ తల రక్షణ కొరకు తలపాగా (హెల్మెట్ ధారణ), మరియు పిల్లియన్ డ్రైవర్స్ కు హెల్మెట్ ధారణ పై ప్రజలకు అవగాహనా సదస్సులు నిర్వహించడం చాలని చెప్పిరి, చట్టం చె విభేధించిన పిల్లలు అనగా జువనైల్ (కాన్ ఫ్లిక్ విత్ లా) మొదలగు చట్టాలు పై వివరించిరి. సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి,

శ్రీమతి కె. విజయ కళ్యాణి మాట్లాడుచు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పాత్ర, నల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ స్కీం గురించి వివరించిరి,

జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసీక్యూటర్ శ్రీ వేలూరి రఘురామ్ గారు నేరపరిశోధన తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు కొత్త చట్టాల లో వచ్చిన మార్పులు వివరించారు జిల్లా ప్రో భేషన్ అధికారి శ్రీ ఎమ్. శరత్ బాబు జువ నైల్ చట్టాల గురించి అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమం లో విజయనగరం మరియు పార్వతీపురం మన్యం జిల్లాల పోలీస్ అధికారులు మరియు రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు న్యాయ వాదులు పారా లీగల్ వాలంటీర్స్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు

# గోస్తనీ తీరం లో ఆక్రమణలను తొలగించాలి

విశాఖ సమాచారం భీమునిపట్నం జులై 11: స్థానిక తగరపువలస పరిధి గోస్తనీ నదితీరం లో గల ఆక్రమాణలను తొలగొంచాలని తెలుగుదేశం జనసేన పార్టీ లు ప్రభుత్వాన్ని కోరాయి. గోస్తనీ తీరం వద్ద ఆయా పార్టీల నాయకులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలం లో గోస్తనీ తీర ప్రాంతంలో ఆక్రమాణలు పెరిగిపోయాయని ఆరోపించారు. దీనిని అరికట్టాలని అప్పట్లో తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులకు విన్నవించిన స్పందన లేదని దీనితో ఆక్రమాణలకు అడ్డేలేకుండా పోయిందని వారు అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గోస్తనీ తీరం లో ఆక్రమాణలను గుర్తించి తక్షణమే వాటిని తొలగొంచాలని నాయకులు కోరారు. కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు వానపల్లి సత్య, జనసేన నాయకురాలు పరిమి భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.







అనకాపల్లి (విశాఖ సమాచారం) రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారిగా నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం దార్లపూడి వద్ద పోలవరం ఎడమ కాలువ పరిశీలించడానికి విచ్చేసిన సందర్భంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ,మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు , తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ నారా చంద్రబాబునాయుడు కి పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు.


ఓం నమో వేంకటేశాయ

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారు

బ్రహ్మర్షి శ్రీశ్రీశ్రీ 1011 బర్నానీ దాదాజీ

మాస్టర్ సి.వి.వి. గారు

మాస్టర్ ఇ.కె.గారు

మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్.రావు గారు

గురుపూర్ణిమ సందర్భముగా పరమ గురువుల దివ్యాశీస్సులతో

శ్రీ వేంకటేశ్వర వ్రతము మరియు శ్రీ వేంకటేశ్వర కళ్యాణము

సమన్వయ సరస్వతి, వాగ్దేవీ వరపుత్ర, వాచస్పతి

"బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ" గారి ఆశీస్సులతో

తేది: 21-7-2024

ఉ: 8 నుండి మ : 1 వరకు శ్రీ వేంకటేశ్వర వ్రత కల్పము

సా: 6 నుండి శ్రీ వేంకటేశ్వర కళ్యాణము

కార్యక్రమముల వివరములు

సాయంత్రం 5 గంటల నుండి స్వామి వారికి

దీపాలంకరణ సేవ

అన్నమాచార్య కృతులతో నృత్య కైంకర్యం

అన్నమయ్య పదనీరాజనం

కార్యక్రమ వేదిక:

భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టార్-6, ఎం.వి.పి.కోలని, విశాఖపట్టణం.

ఋషిపీఠం

సత్సంగం శాఖ, విశాఖపట్టణం

ఇట్లు

శ్రీమతి కందాళ అరుణ గాయత్రి

సెల్:9160885953

ఆహ్వాన సంఘం

శ్రీ డి.శ్రీనివాస్

శ్రీ వి.వి.ఆదినారాయణ మూర్తి

శ్రీ బి. కామేశ్వర రావు & శ్రీమతి సుజాత

శ్రీ కొటారి ఆనంద్ & శ్రీమతి సునీత

శ్రీవారి భక్తులకు ఉదయము, సాయంత్రము స్వామివారి అన్నప్రసాద వితరణ జరుగును.

ఈ భగవత్ కార్యక్రమంలో పాల్గొని గురుకృపకు, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విశేషానుగ్రహమునకు పాత్రులుకండి.



శ్రీ గురుభ్యోనమః

సద్గురువులు బ్ర॥శ్రీ॥ సుసరాపు దుర్గా ప్రసాదశర్మ గారి ఆశీస్సులతో

శ్రీ రాజరాజేశ్వరీ దేవీ పీఠం

సొండి వీధి, చాపర గ్రామం, మెళియాపుట్టి మండలం, శ్రీకాకుళం జిల్లా - 532216

తేది 21-07-2024 ఆదివారం

శ్రీ గురు పౌర్ణమి (వ్యాస పౌర్ణమి)

ఆహ్వానము

కార్యక్రమం

ఉదయం గం॥8-00ల నుండి మధ్యాహ్నం గం॥12-00ల వరకు

శ్రీ గురు సంస్మరణం: శ్రీ గురుపాదుకా అర్చన, అభిషేకం, హారతి మరియు సమారాధన

శ్రీ రాజరాజేశ్వరీ దేవీ పీఠంలో

సెల్: 8897341776, 9492141776 9492719122

ఇట్లు

శ్రీ రాజరాజేశ్వరీ దేవీ పీఠం

శిష్యబృందం, సొండి వీధి, చాపర.


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123

Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539 Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.